8. అరవింద్ దగ్గర ఉన్న కిడ్డీ బ్యాంకులో రూపాయి నాణెములు, అర్ధ రూపాయి నాణెములు కలవు. అర్ధ రూపాయి నాణెముల సంఖ్య, రూపాయి నాణెముల సంఖ్యకు 3 రెట్లు. నాణెముల మొత్తం విలువ ₹ 35 అయిన ఏయే రకం నాణెములు ఎన్నెన్ని గలవు?

9. A మరియు B లు కలిసి ఒక పనిని 12 రోజులలో పూర్తి చేయగలరు. A ఒక్కడే ఆ పనిని 20 రోజులలో పూర్తి చేసిన, B ఒక్కడే ఆ పనిని ఎన్ని రోజులలో పూర్తి చేయగలడు?

10. ఒక రైలు 40 కి.మీ./గం. వేగంతో ప్రయాణించిన గమ్యస్థానమును 11 నిమిషాలు ఆలస్యంగా చేరును. ఒకవేళ 50 కి.మీ./గం. వేగంతో ప్రయాణించిన 5 నిమిషాలు ఆలస్యంగా చేరును. అయిన రైలు ప్రయాణించవలసిన దూరమును కనుగొనుము.

11. ఒక జింకల గుంపులో $\frac{1}{4}$ వ భాగం అడవికి వెళ్ళినాయి. మొత్తంలో $\frac{1}{3}$ వ భాగం పచ్చియ మైదానంలో వున్నాయి. మిగిలిన 15 నది ఒడ్డున నీరు త్రాగుతున్నాయి. అయిన మొత్తం జింకల సంఖ్యను కనుగొనుము.

12. ఒక దుకాణాదారుడు ఒక రేడియోను ₹903 లకు అమ్మడం వల్ల అతను 5% లాభాన్ని పొందుతాడు. అయిన రేడియో యొక్క కొన్నవెలను కనుగొనుము.

13. శేఖర్ తన వద్ద ఉన్న మిఠాయిలలో పావు భాగం రేణుకు, 5 మిఠాయిలు రాజికి ఇచ్చాడు. ఇంకా తన వద్ద 7 మిఠాయిలు మిగిలి ఉన్న అతని వద్ద మొదట ఉన్న మిఠాయిలు ఎన్ని?

SCERT, TELANGANA



## What we have discussed

1. If the degree of an equation is one then it is called a linear equation.
2. If a linear equation has only one variable then it is called a linear equation in one variable or simple equation.
3. The value which when subsitututed for the variable in the given equation makes L.H.S. = R.H.S. is called a solution or root of the given equation.
4. Just as numbers, variables can also be transposed from one side of the equation to the other side.

**A magic Diamond**

Find numbers to put in the circles so that the total along each line of the dimond is the same.







Hint : The number will be of the form

$a = x$, $b = 5 + x$, $c = 3 + x$, $d = 11 + x$

where x is any number and the total along each line will be $20 + 2x$

for example if $x = 1$, then $a = 1$, $b = 6$, $c = 4$, $d = 12$ and each line total will be 22.

SCERT, TELANGANA



## మనం ఏమి చర్చించాం

1. ఒక సమీకరణం యొక్క పరిమాణం ఒకటి అయిన దానిని రేఖీయ సమీకరణం అంటాం.
2. ఒక రేఖీయ సమీకరణంలో ఒకే ఒక చరరాశి వున్న దానిని ఏక చరరాశిలో రేఖీయ సమీకరణం లేదా సామాన్య సమీకరణం అంటాము.
3. సమీకరణంలో చరరాశి బదులుగా ఏ విలువను ప్రతిక్షేపిస్తే L.H.S. = R.H.S. అవుతుందో ఆ చరరాశి విలువనే ఆ సమీకరణానికి సాధన అంటాము.
4. స్థిరరాశుల లాగానే చరరాశులను కూడా సమీకరణం యొక్క ఒక వైపు నుండి మరొక వైపుకు పక్షాంతరం చెందించవచ్చు.

P4E6U1

### మ్యాజిక్ డైమండ్

డైమండ్‌లోని ప్రతి వరుసలోని సంఖ్యల మొత్తం సమానమయ్యేలా, గడులను సరైన సంఖ్యలతో పూరించండి.







సూచన: $a = x, b = 5 + x, \ c = 3 + x, \ d = 11 + x$ రూపంలో ఉంటాయి.

ఏదైనా ఒక సంఖ్య 'x' ప్రతి వరుసలోని సంఖ్యల మొత్తం $20 + 2x$ అగును.

ఉదాహరణకు $x = 1$ అయిన, $a = 1, b = 6, \ c = 4, \ d = 12$ అవుతుంది మరియు ప్రతి వరుసలోని అంకెల మొత్తం 22 అగును.

SCERT, TELANGANA

Chapter 3

# Construction of Quadrilaterals

Q5R3E7

## 3.0 Introduction



We see fields, houses, bridges, railway tracks, school buildings, play grounds etc, around us. We also see kites, ludos, carrom boards, windows, blackboards and other things around. When we draw these things what do the figures look like? What is the basic geometrical shape in all these? Most of these are quadrilateral figures with four sides.

Kamal and Joseph are drawing a figure to make a frame of measurement with length 8 cm and breadth 6cm. They drew their figures individually without looking at each other's figure.

Kamal




Joseph




Are both the figures same?

You can see that both of these figures are quadrilaterals with the same measurements but the figures are not same. In class VII we have discussed about uniqueness of triangles. To construct unique triangle you need three sides or two sides and one included angle or two angles and a side. How many measurements do we need to construct a unique quadrilateral? By a unique quadrilateral we mean that quadrilaterals made by different persons with the same measurements will be congruent.

SCERT, TELANGANA

అధ్యాయం **3**

# చతుర్భుజాల నిర్మాణాలు

## 3.0 పరిచయం



మన చుట్టూ పంట పొలాలు, ఇండ్లు, వంతెనలు, రైలు మార్గాలు, పాఠశాల భవనాలు, ఆట స్థలాలు వంటివి అనేకం ఎల్లప్పుడూ చూస్తూ వుంటారు. అదే విధంగా గాలి పటాలు, లూడో అట్టలు, క్యారం బోర్డు, కిటికీలు, నల్లబల్లలు వంటివి కూడా అనేకం చూస్తాం. ఇటువంటి వాటిని పటాలుగా గీస్తే మనకు ఎలా కనిపిస్తాయి? వీటన్నింటి యొక్క ప్రాథమిక జ్యామితి ఆకారాలు ఏమిటి? వీటిలో అత్యధికంగా నాలుగు భుజాలు కలిగిన చతుర్భుజాలు వస్తాయి.

కమల్ మరియు జోసెఫ్‌లు పొడవు 8 సెం.మీ., వెడల్పు 6 సెం.మీ. కొలతలు గల పటాలను వేర్వేరుగా దిగువ విధంగా గీశారు.

కమల్




జోసెఫ్




ఈ రెండు పటాలు ఒకే విధంగా వున్నాయా ?

వారిద్దరు గీచిన పదాలు ఒకే కొలతలు కలిగిన చతుర్భుజాలైనప్పటికీ, పటాలు వేర్వేరుగా వున్నాయని గమనించే వుంటారు. మనం త్రిభుజాలు ఏకైకంగా ఏలా గీయగలమో 7వ తరగతిలో తెలుసుకున్నాం. ఏ త్రిభుజ నిర్మాణానికైనా ఖచ్చితంగా మూడు కొలతలు అవసరమని మీకు తెలుసు. అవి మూడు భుజాలు లేదా రెండు భుజాలు వాటి మధ్య కోణం లేదా రెండు కోణాలు, వాటి మధ్య భుజం కావచ్చు. మరి ఏకైక చతుర్భుజ నిర్మాణానికి ఎన్ని స్వతంత్ర కొలతలు అవసరం? ఏకైక చతుర్భుజం అంటే ఇరువురు వ్యక్తులకు ఒకే కొలతలు ఇచ్చినపుడు గీయగలిగే సర్వసమాన చతుర్భుజాలు అని అర్థం.

SCERT, TELANGANA



**Do This**

Take a pair of sticks of equal length, say 8 cm. Take another pair of sticks of equal length, say, 6 cm. Arrange them suitably to get a rectangle of length 8 cm and breadth 6 cm. This rectangle is created with the 4 available measurements. Now just push along the breadth of the rectangle. Does it still look alike? You will get a new shape of a rectangle Fig (ii), observe that the rectangle has now become a parallelogram. Have you altered the lengths of the sticks? No! The measurements of sides remain the same. Give another push to the newly obtained shape in the opposite direction; what do you get? You again get a parallelogram again, which is altogether different Fig (iii). Yet the four measurements remain the same. This shows that 4 measurements of a quadrilateral cannot determine its uniqueness. So, how many measurements determine a unique quadrilateral? Let us go back to the activity!




(i)




(ii)




(iii)

You have constructed a rectangle with two sticks each of length 8 cm and other two sticks each of length 6 cm. Now introduce another stick of length equal to BD and put it along BD (Fig iv). If you push the breadth now, does the shape change? No! It cannot, without making the figure open. The introduction of the fifth stick has fixed the rectangle uniquely, i.e., there is no other quadrilateral (with the given lengths of sides) possible now. Thus, we observe that five measurements can determine a quadrilateral uniquely. But will any five measurements (of sides and angles) be sufficient to draw a unique quadrilateral?




(iv)

## 3.1 Quadrilaterals and their Properties

In the given Figure, ABCD is a quadrilateral with vertices A, B, C, D and sides ; $\overline{AB}$, $\overline{BC}$, $\overline{CD}$, $\overline{DA}$. The angles of ABCD are $\angle$BAD, $\angle$ADC, $\angle$DCB and $\angle$CBD and the diagonals are $\overline{AC}$, $\overline{BD}$.




SCERT TELANGANA

**ఇది చేయండి**

8 సెం.మీ. పొడవు గల ఒక జత కర్రపుల్లలు తీసుకోండి. అదేవిధంగా 6 సెం.మీ. పొడవు గల మరొక జత కర్రపుల్లలు తీసుకోండి. వీటితో ఒక దీర్ఘ చతురస్రాకారాన్ని ఏర్పరచండి. ఈ దీర్ఘచతురస్రం ఇవ్వబడిన 4 కొలతలతో (పుల్లలు) ఏర్పడింది. దీనిని వెడల్పు పుల్ల వెంబడి నెమ్మదిగా కదిలించండి. ఏర్పడిన ఈ కొత్త రకం ఆకారం పూర్వపు ఆకారమేనా? పటం (ii) లో ఏర్పడిన చతుర్భుజానికి కొత్త రూపం వచ్చింది కదా! ముందు దీర్ఘ చతురస్రం ఇప్పుడు సమాంతర చతుర్భుజం అయింది. నీవు ఏమైన కర్రపుల్లల కొలతలు మార్చావా? లేదు కదా! భుజాల పొడవులు అదే విధంగా ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన చతుర్భుజ రూపాన్ని మరొకసారి వ్యతిరేక దిశలో కదిలించండి. ఏ రూపం వచ్చింది? తిరిగి మరలా సమాంతర చతుర్భుజం వచ్చింది. కాని ఇది పూర్తిగా వేరొక రూపం అని పటం (iii) చూసి గమనించవచ్చు. ఈ సందర్భంలోనూ నాలుగు కొలతలు ఒకే విధంగా ఉన్నాయి. దీనిని బట్టి నాలుగు కొలతలతో ఏకైక చతుర్భుజం ఏర్పడదని తెలుసుకోవచ్చు. మరి అయిదు కొలతలు ఒక ఏకైక చతుర్భుజాన్ని ఏర్పరుస్తాయా? తిరిగి మనం కృత్యాన్ని కొనసాగిద్దాం. 8 సెం.మీ, 6 సెం.మీ పొడవులు గల రెండు జతల పుల్లలతో దీర్ఘచతురస్రాన్ని ఏర్పరిచారు కదా! పటం (iv)లో చూపిన విధంగా BD పొడవుకు సమానమయ్యే మరొక కర్ర పుల్లను చేరుద్దాం. ఇప్పుడు ముందుగా చేసినట్లుగా వెడల్పు వెంబడి కదిపి చూడండి. ఆకారంలో మార్పు వచ్చిందా? లేదు కదా! మార్పు చెందలేదని గమనిస్తారు. అందుచే ఐదవ కొలత (పుల్ల) దీర్ఘ చతురస్రాకారాన్ని మార్చడానికి వీలు లేకుండా చేయగలిగింది. మరొక రకమైన చతుర్భుజం ఏర్పడే అవకాశం లేకుండా (కొలతలు మార్చనంత వరకు) పోయింది. దీనిని బట్టి ఒక చతుర్భుజం ఏకైకంగా ఏర్పడాలంటే ఐదు కొలతలు అవసరమని తెలుస్తున్నది. మరి ఏ ఐదు కొలతలైనా ఏకైక చతుర్భుజాన్ని ఏర్పరచడానికి సరిపోతాయా?



(i)



(ii)



(iii)



(iv)

## 3.1 చతుర్భుజాలు – వాటి ధర్మాలు




ప్రక్క పటంలో ABCD ఒక చతుర్భుజం. A, B, C, D లు దాని యొక్క శీర్షాలు $\overline{AB}$, $\overline{BC}$, $\overline{CD}$ మరియు $\overline{DA}$ లు భుజాలు $\angle ABC$, $\angle BCD$, $\angle CDA$ మరియు $\angle DAB$ లు నాలుగు కోణాలు. $\overline{AC}$, $\overline{BD}$ లు రెండు కర్ణాలు.

మీరు పరిశోధించి కనుగొన్న ఫలితాలను పట్టికలో నమోదు చేయండి.

SCERT, TELANGANA



## Do This

### Equipment

You need: a ruler, a set square, a protractor.



### Remember:

To check if the given lines are parallel, slide the set square from the first line to the second line as shown in adjacent figures.

Now let us investigate the following using proper instrumen

For each quadrilateral.

(a) Check if opposite sides are parallel.

(b) Measure each angle.

(c) Measure the length of each side.




SCERT, TELANGANA



**ఇది చేయండి**



**కావలసిన సామగ్రి:** కొలబద్ధ, మూలమట్టాలు మరియు కోణమానిని

**గుర్తుంచుకోవాల్సినవి:** రేఖలు సమాంతరాలలో కాదో తెలుసుకొనుటకు మూలమట్టాలను మొదటి రేఖ నుండి రెండవ రేఖ వైపు జరపాలి.

క్రింది పటాలలో ధర్మాలను పరిశీలించడానికి తగు పరికరాలు ఎంచుకొని పరిశోధించి రాయండి.

ప్రతి చతుర్భుజానికి

(a) ఎదుటి భుజాలు సమాంతరమో, కాదో చూడాలి.

(b) ప్రతి కోణం కొలత కనుగొనాలి.

(c) ప్రతి భుజం పొడవు కనుగొనాలి.






SCERT, TELANGANA

Record your observations and complete the table given below.

| Quadrilateral | 2 pairs of parallel sides | 1 pair of parallel sides | 4 right angles | 2 pairs of opposite sides equal | 2 pairs of opposite angles equal | 2 pairs of adjacent sides equal | 4 sides equal |
|---|---|---|---|---|---|---|---|
| 1 | × | × | × | × | × | ✓ | × |
| 2 | | | | | | | |
| 3 | | | | | | | |
| 4 | | | | | | | |
| 5 | | | | | | | |
| 6 | | | | | | | |
| 7 | | | | | | | |
| 8 | | | | | | | |
| 9 | | | | | | | |
| 10 | | | | | | | |

SCERT, TELANGANA

**Parallelogram** is a quadrilateral with 2 pairs of parallel sides.

(a) Which shapes are parallelograms?

(b) What are the other properties does a parallelogram have?

**Rectangle** is a parallelogram with four right angles.

(a) Which shapes are rectangles?

(b) What properties does a rectangle have?

**Rhombus** is a parallelogram with four equal sides .

(a) Which could be called a rhombus?

(b) What properties does a rhombus have?

**Square** is a rhombus with four right angles .

(a) Which shapes are squares?

(b) What properties does a square have?

**Trapezium** is a quadrilateral with at least one pair of parallel sides.

(a) Which of the shapes could be called only a trapezium ?

(b) What are the properties of a trapezium ?

మీరు పరిశోధించిన వివిధ చతుర్భుజాల ధర్మాలను అనుసరించి క్రింది పటంలో సూచించిన విధంగా వర్గీకరించవచ్చు.

| చతుర్భుజం సంఖ్య | రెండు జతల సమాంతర భుజాలు | ఒక జత సమాంతర భుజాలు | నాలుగు లంబ కోణాలు | 2 జతల ఎదుటి భుజాలు సమానం | 2 జతల ఎదుటి కోణాలు సమానం | 2 జతల ప్రక్క కోణాలు సమానం | 4 భుజాలు సమానం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | × | × | × | × | × | ✓ | × |
| 2 | | | | | | | |
| 3 | | | | | | | |
| 4 | | | | | | | |
| 5 | | | | | | | |
| 6 | | | | | | | |
| 7 | | | | | | | |
| 8 | | | | | | | |
| 9 | | | | | | | |
| 10 | | | | | | | |

**సమాంతర చతుర్భుజంలో** రెండు జతల సమాంతర భుజాలుంటాయి.

(a) ఏ పటాలు సమాంతర చతుర్భుజాలు?

(b) సమాంతర చతుర్భుజాలకు గల ఇతర ధర్మాలేవి?

**దీర్ఘచతురస్రాలు** నాలుగు లంబకోణాలు కలిగిన సమాంతర చతుర్భుజాలు

(a) ఏ పటాలు దీర్ఘచతురస్రాలు?

(b) దీర్ఘచతురస్ర పటాల ధర్మాలేవి?

**సమ చతుర్భుజాలు** (రాంబస్) నాలుగు సమాన భుజాలు కలిగిన సమాంతర చతుర్భుజాలు

(a) ఏ పటాలను సమచతుర్భుజాలు అనవచ్చు?

(b) సమచతుర్భుజాల ధర్మాలేవి?

**చతురస్రాలు** నాలుగు లంబకోణాలు కలిగిన సమచతుర్భుజాలు (రాంబస్)

(a) ఏ పటాలు చతురస్రాకారంలో ఉన్నాయి?

(b) చతురస్రాలకు ఉన్న ధర్మాలేవి?

**సమలంబ చతుర్భుజాలు** కనీసం ఒక జత భుజాలు సమాంతరాలు కలిగిన చతుర్భుజాలు

(a) ఏ పటాలను సమలంబ చతుర్భుజాలను మాత్రమే అనవచ్చు?

(b) సమలంబ చతుర్భుజం యొక్క ఇతర ధర్మాలేవి?

SCERT TELANGANA

Quadrilaterals 1 and 8 are **kites**. Write down some properties of kites.
We can classify quadrilaterals based on the properties you have observed.




## Think, Discuss and Write



1. Is every rectangle a parallelogram? Is every parallelogram a rectangle?
2. Uma has made a sweet chikki. She wanted it to be rectangular shaped In how many different ways can she verify that it is rectangular?



## Do This

Can you draw the angle of 60°

Allowed



Compass



A straight edge Scale (Ruler)

Not allowed



Protractor

SCERT, TELANGANA

1వ, 8వ సంఖ్య గల చతుర్భుజాలు గాలి పటాలంటాం. **గాలి పటాలను** పరిశీలించి కొన్ని ధర్మాలను రాయండి.




**ఆలోచించి, చర్చించి, రాయండి**



1. ప్రతి దీర్ఘచతురస్రం ఒక సమాంతర చతుర్భుజమేనా? ప్రతి సమాంతర చతుర్భుజం ఒక దీర్ఘచతురస్రమేనా?
2. ఉమ బెల్లం చెక్కిని దీర్ఘచతురస్రాకారంలో చేయాలనుకున్నది. అది దీర్ఘచతురస్రాకారంలోనే వుండాలంటే ఆమె దానిని ఎన్ని రకాలుగా పరిశీలించి ఆకారం తీసుకురావాలి?

**ఇవి చేయండి**



$60^0$ కోణాన్ని గీయగలరా?

ఇది వాడవచ్చు ఇది వాడకూడదు




SCERT, TELANGANA

Observe the illustrations and write steps of construction for each.

(i)




(a) (b) (c) (d) (e)

(ii)




$\angle AOR = 30^{o}$ $\angle AOC = 120^{o}$

(iii)




$\angle RSP = 90^{o}$

(iv)




$\angle QST = 45^{o}$

SCERT, TELANGANA

క్రింది పటాలు పరిశీలించి, వాటి నిర్మాణ సోపానాలు రాయండి.

(i)




(ii)




$\angle AOR = 30^o$ $\angle AOC = 120^o$

(iii)




$\angle QSR = 90^o$

(iv)




$\angle QST = 45^o$

SCERT, TELANGANA

## 3.2 Constructing a Quadrilateral

We would draw quadrilaterals when the following measurements are given.

1. When four sides and one angle are given (S.S.S.S.A)
2. When four sides and one diagonal are given (S.S.S.S.D)
3. When three sides and two diagonals are given (S.S.S.D.D)
4. When two adjacent sides and three angles are given (S.A.S.A.A)
5. When three sides and two included angles are given (S.A.S.A.S)

### 3.2.1 Construction : When the lengths of four sides and one angle are given (S.S.S.S.A)

**Example 1 :** Construct a quadrilateral PQRS in which PQ = 4.5 cm, QR = 5.2 cm, RS = 5.5 cm, PS = 4 cm and $\angle$ RQP = 120°.

**Solution :**

**Step 1 :** Draw a rough sketch of the required quadrilateral and mark the given measurements. Are they enough ?




**Step 2 :** Draw $\Delta$PQR using S.A.S Property of construction, by taking PQ = 4.5 cm, $\angle$RQP = 120° and QR = 5.2 cm.




SCERT, TELANGANA

## 3.2 చతుర్భుజాల నిర్మాణాలు

క్రింది విధంగా కొలతలు ఇచ్చినపుడు చతుర్భుజాలను నిర్మించడం తెలుసుకుందాం.

1. నాలుగు భుజాలు మరియు ఒక కోణం కొలత ఇచ్చినపుడు (S.S.S.S.A.)
2. నాలుగు భుజాలు మరియు ఒక కర్ణం కొలత ఇచ్చినపుడు (S.S.S.S.D.)
3. మూడు భుజాలు మరియు రెండు కర్ణాల కొలతలు ఇచ్చినపుడు (S.S.S.D.D.)
4. రెండు ఆసన్న భుజాలు మరియు మూడు కోణాల కొలతలు ఇచ్చినపుడు (S.A.S.A.A.)
5. మూడు భుజాలు మరియు రెండు ఉమ్మడి కోణాలు కొలతలు ఇచ్చినపుడు (S.A.S.A.S.)

### 3.2.1 నిర్మాణం : నాలుగు భుజాలు మరియు ఒక కోణం కొలత ఇచ్చినపుడు (S.S.S.S.A.)

**ఉదాహరణ 1:** PQ = 4.5 సెం.మీ., QR = 5.2 సెం.మీ., RS = 5.5 సెం.మీ., PS = 4 సెం.మీ. మరియు $\angle RQP = 120^{o}$. కొలతలతో PQRS చతుర్భుజం నిర్మించండి.

**నిర్మాణం:**

**సోపానం 1:** కావల్సిన చతుర్భుజం యొక్క చిత్తు పటం వేసి, ఇచ్చిన కొలతలు గుర్తించాలి. ఈ కొలతలు చతుర్భుజాన్ని నిర్మించడానికి సరిపోతాయా?




**సోపానం 2:** భు.కో.భు. త్రిభుజ నియమం ఉపయోగించి $\Delta PQR$ నిర్మించాలి. PQ = 4.5 సెం.మీ. $\angle RQP = 120^{o}$ మరియు QR = 5.2 సెం.మీ. తీసుకోవాలి.



**Step 3 :** To locate the fourth vertex 'S', draw an arc, with centre P and radius 4cm (PS = 4 cm) Draw another arc with centre R and radius 5.5 cm (RS = 5.5 cm) which cuts the previous arc at S.




**Step 4 :** Join PS and RS to complete the required quadrilateral PQRS.




**Example 2 :** Construct parallelogram ABCD given that AB = 5 cm, BC = 3.5 cm and $\angle A = 60^o$.

**Solution :**

**Step 1 :** Draw a rough sketch of the parallelogram (a special type of quadrilateral) and mark the given measurements.




Here we are given only 3 measurements. But as the ABCD is a parallelogram we can also write that CD = AB = 5 cm and AD = BC = 3.5 cm. (How?)

(Now we got 5 measurements in total).

**Steps 2:** Draw $\Delta$BAD using the measures AB = 5cm, $\angle A = 60^o$ and AD = 3.5 cm.




SCERT, TELANGANA

**సోపానం 3:** నాల్గవ శీర్షం 'S' ను గుర్తించడానికి, P కేంద్రంగా 4 సెం.మీ.

(PS = 4 సెం.మీ.) వ్యాసార్థంతో ఒక చాపం గీయాలి. అదేవిధంగా R కేంద్రంగా 5.5 సెం.మీ. (RS= 5.5 సెం.మీ.) వ్యాసార్థంతో మొదటి చాపంను S వద్ద ఖండించునట్లు మరొక చాపం గీయాలి.




**సోపానం 4:** P, S మరియు R, S లను కలిపితే మనకు కావలసిన చతుర్భుజం PQRS వస్తుంది.




**ఉదాహరణ 2:** AB = 5 సెం.మీ., BC = 3.5 సెం.మీ. మరియు $\angle A = 60^0$. కొలతలతో ABCD సమాంతర చతుర్భుజం గీయండి.




**నిర్మాణం**

**సోపానం 1:** సమాంతర చతుర్భుజం ABCD యొక్క చిత్తుపటం గీచి, ఇచ్చిన కొలతలు గుర్తించాలి (ఇది ఒక ప్రత్యేక చతుర్భుజమని గుర్తించండి.)

ప్రశ్నలో 3 కొలతలు మాత్రమే ఇవ్వబడ్డాయి. కాని ఇది సమాంతర చతుర్భుజం అయినందున మనం CD=AB=5 సెం.మీ. మరియు AD = BC = 3.5 సెం.మీ. అని తీసుకోవచ్చును (ఎలా?) (ఇప్పుడు మనకు మొత్తం 5 కొలతలు వచ్చాయి)




**సోపానం 2:** AB = 5 సెం.మీ. $\angle A = 60^0$ మరియు AD= 3.5 సెం.మీ. కొలతలతో $\Delta BAD$ నిర్మించాలి.

SCERT TELANGANA

**Steps 3:** Locate the fourth vertex 'C' using other two measurements BC=3.5cm and DC = 5 cm.




**Step 4 :** Join B, C and C, D to complete the required parallelogram ABCD.




(Verify the property of the parallelogram using scale and protractor)

Let us generalize the steps of construction of quadrilateral.

**Step 1:** Draw a rough sketch of the figure .

**Step 2 :** If the given measurements are insufficient, analyse the figure. Try to use special properties of the figure to obtain the required measurements

**Step 3 :** Draw a triangle with three of the five measurements and use the other measurements to locate the fourth vertex.

**Step 4:** Describe the steps of construction in detail.



## Exercise - 3.1

**Construct the quadrilaterals with the given measurements. And write steps of construction.**

(a) Quadrilateral ABCD with AB = 5.5 cm, BC = 3.5 cm, CD = 4 cm, AD = 5 cm and $\angle A = 45^o$.

(b) Quadrilateral BEST with BE = 2.9 cm, ES = 3.2 cm, ST = 2.7 cm, BT = 3.4 cm and $\angle B = 75^o$.

(c) Parallelogram PQRS with PQ = 4.5 cm, QR = 3 cm and $\angle RQP = 60^o$.

SCERT, TELANGANA

**సోపానం 3:** మిగిలిన రెండు కొలతలు BC=3.5 సెం.మీ. మరియు DC=5 సెం.మీ. లతో నాల్గవ శీర్షం 'C'ను గుర్తించాలి.




**సోపానం 4:** B, C మరియు C, D లను కలుపగా మనకు కావల్సిన సమాంతర చతుర్భుజం ABCD వస్తుంది.

(స్కేలు, కోణమానిని ఉపయోగించి సమాంతర చతుర్భుజ ధర్మాలను పరిశీలించండి.)




పై ఉదాహరణలను బట్టి చతుర్భుజ నిర్మాణ సోపానాలను క్రింది విధంగా సాధారణీకరించవచ్చు.

**సోపానం 1:** కావలసిన చతుర్భుజం యొక్క చిత్తు పటం గీయాలి.

**సోపానం 2:** ఇవ్వబడిన కొలతలు, నిర్మాణానికి సరిపోనప్పుడు పటాన్ని విశ్లేషించి, నిర్మాణానికి కావలసిన కొలతలను చతుర్భుజ ధర్మాల ఆధారంగా కనుగొనాలి.

**సోపానం 3:** నిర్మాణంలో ఐదు కొలతలలో మూడు కొలతలను త్రిభుజ నిర్మాణానికి, మిగిలిన రెండు కొలతలను చతుర్భుజ నాల్గవ శీర్షం గుర్తించడానికి వాడుకోవాలి.

**సోపానం 4:** నిర్మాణం యొక్క సోపానాలను క్రమపద్ధతిలో వివరంగా రాయాలి.



## అభ్యాసం - 3.1

క్రింద ఇవ్వబడిన కొలతలను ఉపయోగించి చతుర్భుజాల నిర్మాణాలను చేయండి. నిర్మాణ క్రమం రాయండి.

(a) ABCD చతుర్భుజంలో AB = 5.5 సెం.మీ., BC = 3.5 సెం.మీ., CD = 4 సెం.మీ., AD = 5 సెం.మీ., మరియు $\angle A = 45^{o}$.

(b) BEST చతుర్భుజంలో BE = 2.9 సెం.మీ., ES = 3.2 సెం.మీ., ST = 2.7 సెం.మీ., BT = 3.4 సెం.మీ., $\angle B = 75^{o}$.

(c) సమాంతర చతుర్భుజం PQRS లో PQ = 4.5 సెం.మీ., QR = 3 సెం.మీ., $\angle RQP = 60^{o}$.

SCERT, TELANGANA

(d) Rhombus MATH with AT = 4 cm, $\angle MAT = 120^o$.

(e) Rectangle FLAT with FL = 5 cm, LA = 3 cm.

(f) Square LUDO with LU = 4.5 cm.

### 3.2.2 Construction : When the lengths of four sides and a diagonal is given (S.S.S.S.D)

**Example 3 :** Construct a quadrilateral ABCD where AB = 4 cm, BC = 3.6 cm, CD = 4.2 cm, AD = 4.8 cm and AC = 5 cm.

**Solution :**




**Step 1:** Draw a rough sketch of the quadrilateral ABCD with the given data.

(Analyse if the given data is sufficient to draw the quadrilateral or not .

If sufficient then proceed further, if not conclude that the data is not enough to draw the given figure).

**Step 2:** Construct $\Delta$ABC with AB = 4 cm, BC = 3.6 cm and AC = 5 cm




**Step 3:** We have to locate the fourth vertex 'D'. It would be on the other side of AC. So with centre A and radius 4.8 cm (AD = 4.8 cm) draw an arc and with centre C and radius 4.2 cm (CD = 4.2 cm) draw another arc to cut the previous arc at D.




SCERT, TELANGANA

(d) రాంబస్ MATH లో AT = 4 సెం.మీ., $\angle MAT = 120^o$.

(e) దీర్ఘచతురస్రం FLAT లో FL = 5 సెం.మీ., LA = 3 సెం.మీ.

(f) చతురస్రం LUDO లో LU = 4.5 సెం.మీ.

**3.2.2 నిర్మాణం : నాలుగు భుజాల కొలతలు మరియు కర్ణం పొడవు ఇచ్చినపుడు (S.S.S.S.D)**

**ఉదాహరణ 3:** AB = 4 సెం.మీ., BC = 3.6 సెం.మీ., CD = 4.2 సెం.మీ., AD = 4.8 సెం.మీ. మరియు AC = 5 సెం.మీ. కొలతలతో ABCD చతుర్భుజం నిర్మించండి.

**నిర్మాణం:**




**సోపానం 1:** ABCD చతుర్భుజం యొక్క చిత్తుపటం గీచి కొలతలు గుర్తించాలి. (ఇచ్చిన దత్తాంశం పట్ల నిర్మాణానికి సరిపోతుందో లేదో అని విశ్లేషణ చేయాలి. సరిపోతే నిర్మాణం మొదలు పెట్టాలి. లేదంటే ఇచ్చిన దత్తాంశం నిర్మాణానికి సరిపోదని గుర్తించి, ఇచ్చిన కొలతల ఆధారంగా మరియు నిర్మించవలసిన చతుర్భుజం ధర్మాల ననుసరించి మిగిలిన కొలతలు కనుగొనడానికి ప్రయత్నించాలి.)




**సోపానం 2:** AB = 4 సెం.మీ., BC = 3.6 సెం.మీ., మరియు AC = 5 సెం.మీ. కొలతలతో $\Delta ABC$ నిర్మించాలి.




**సోపానం 3:** AC భుజం వైపున ఉండే నాల్గవ శీర్షం 'D' ను ఎలా గుర్తించగలమో పరిశీలించాలి. A కేంద్రంగా 4.8 సెం.మీ. వ్యాసార్ధంతో (AD = 4.8 సెం.మీ.) ఒక చాపం గీయాలి. అదేవిధంగా C కేంద్రంగా 4.2 సెం.మీ. వ్యాసార్ధంతో (CD = 4.2 సెం.మీ.) మరొక చాపాన్ని మొదటి చాపంను D వద్ద ఖండించేవిధంగా గీయాలి.

SCERT, TELANGANA

**Step 4:** Join A, D and C, D to complete the quadrilateral ABCD.




**Example 4:** Construct a rhombus BEST with BE = 4.5 cm and ET = 5 cm

**Solution :**

**Step 1 :** Draw a rough sketch of the rhombus (a special type of quadrilateral). In which all sides are equal. So BE = ES = ST = BT = 4.5 cm and mark the given measurements.




Now, with these measurements, we can construct the figure.

**Step 2 :** Draw ΔBET using SSS property of construction with measures BE = 4.5 cm, ET = 5 cm and BT = 4.5 cm




**Step 3 :** By drawing the arcs locate the fourth vertex 'S', with the remaining two measures ES = 4.5 cm and ST = 4.5 cm.




SCERT, TELANGANA

**సోపానం 4:** A, D మరియు C, D లను కలిపితే మనకు కావాల్సిన ABCD చతుర్భుజం ఏర్పడుతుంది.




**ఉదాహరణ 4:** BE = 4.5 సెం.మీ. ET = 5 సెం.మీ. కొలతలతో రాంబస్ BEST ని నిర్మించండి.

**నిర్మాణం:**




**సోపానం 1:** రాంబస్ యొక్క చిత్తు పటం గీయాలి (ఇది ప్రత్యేక చతుర్భుజమని గుర్తించండి). దీనిలో అన్ని భుజాల కొలతలు సమానం కావున BE = ES = ST = BT = 4.5 సెం.మీ.లను పటంలో గుర్తించాలి.

ఇప్పుడు మనం పటంను నిర్మించవచ్చు.




**సోపానం 2:** భు.భు.భు. త్రిభుజ నియమం ప్రకారం BE=4.5 సెం.మీ., ET = 5 సెం.మీ., BT = 4.5 సెం.మీ. కొలతలతో ΔBET ను నిర్మించాలి.

**సోపానం 3:** నాల్గవ శీర్షం 'S' ను గుర్తించడానికి, మిగిలిన రెండు కొలతలు ES = 4.5 సెం.మీ. మరియు ST = 4.5 సెం.మీ.లతో చాపాలు గీయాలి.




SCERT, TELANGANA

**Step 4 :** Join E, S and S, T to complete the required rhombus BEST.






**Try These**

1. Can you draw a parallelogram BATS where BA = 5 cm, AT = 6cm and AS = 6.5 cm ? explain?

2. A student attempted to draw a quadrilateral PLAY given that PL = 3 cm, LA = 4 cm, AY = 4.5 cm, PY = 2 cm and LY = 6 cm. But he was unable to draw it why ?

   Try to draw the quadrilateral yourself and give reason.



## Exercise - 3.2

**Construct quadrilateral with the measurements given below :**

(a) Quadrilateral ABCD with AB = 4.5 cm, BC = 5.5 cm, CD = 4 cm, AD = 6 cm and AC = 7 cm

(b) Quadrilateral PQRS with PQ = 3.5 cm, QR = 4 cm, RS = 5 cm, PS = 4.5 cm and QS = 6.5 cm

(c) Parallelogram ABCD with AB = 6cm, AD = 4.5 cm and BD = 7.5 cm

(d) Rhombus NICE with NI = 4 cm and IE = 5.6 cm

### 3.2.3 Construction: When the lengths of three sides and two diagonals are given (S.S.S.D.D)

**Example 5 :** Construct a quadrilateral ABCD, given that AB = 4.5 cm, BC = 5.2 cm, CD = 4.8 cm and diagonals AC = 5 cm and BD = 5.4 cm.



SCERT, TELANGANA

**సోపానం 4:** E, S మరియు S, T లను కలిపితే మనకు కావలసిన రాంబస్ BEST వస్తుంది.






**ప్రయత్నించండి**

1. BA = 5 సెం.మీ., AT = 6 సెం.మీ. మరియు AS = 6.5 సెం.మీ.? కొలతలతో BATS సమాంతర చతుర్భుజం గీయగలమా? వివరించండి.
2. ఒక విద్యార్థి PL 3 సెం.మీ, LA = 4 సెం.మీ, AY=4.5 సెం.మీ, PY=2 సెం.మీ మరియు LY= 6 సెం.మీ. కొలతలతో PLAY అనే చతుర్భుజాన్ని నిర్మించడానికి ప్రయత్నించాడు. కాని సాధ్యం కాలేదు. ఎందుకు? నీవు కూడా చతుర్భుజాన్ని గీయడానికి ప్రయత్నించి, తగు కారణాలు తెల్పండి.



## అభ్యాసం - 3.2

**క్రింద ఇవ్వబడిన కొలతలను ఉపయోగించి చతుర్భుజాల నిర్మాణాలను చేయండి.**

(a) ABCD చతుర్భుజంలో AB=4.5 సెం.మీ, BC=5.5 సెం.మీ, CD=4 సెం.మీ, AD=6 సెం.మీ మరియు AC=7 సెం.మీ.

(b) PQRS చతుర్భుజంలో PQ=3.5 సెం.మీ, QR=4 సెం.మీ, RS=5 సెం.మీ, PS=4.5 సెం.మీ మరియు QS= 6.5 సెం.మీ.

(c) సమాంతర చతుర్భుజం ABCD లో AB=6 సెం.మీ, CD=4.5 సెం.మీ మరియు BD=7.5 సెం.మీ.

(d) సమచతుర్భుజం (రాంబస్) NICE లో NI=4 సెం.మీ మరియు IE=5.6 సెం.మీ.

**3.2.3 నిర్మాణం: మూడు భుజాలు, రెండు కర్ణాల కొలతలు ఇచ్చినపుడు (S.S.S.D.D)**

**ఉదాహరణ 5 :** AB=4.5 సెం.మీ, BC=5.2 సెం.మీ, CD=4.8 సెం.మీ, కర్ణాలు AC=5 సెం.మీ మరియు BD=5.4 సెం.మీ కొలతలతో చతుర్భుజం ABCD నిర్మించండి.

SCERT, TELANGANA

**Solution:**

**Step 1:** We first draw a rough sketch of the quadrilateral ABCD. Mark the given measurements.




(It is possible to draw ΔABC with the available measurements)

**Step 2:** Draw ΔABC using SSS Property of construction with measures AB = 4.5 cm, BC = 5.2 cm and AC = 5 cm




**Step 3:** With centre B and radius 5.4 cm and with centre C and radius 4.8 cm draw two arcs opposite to vertex B to locate D.




**Step 4:** Join C,D, B,D and A,D to complete the quadrilateral ABCD.




SCERT, TELANGANA

సాధన:

**సోపానం 1:** మొదటి చతుర్భుజం ABCD యొక్క చిత్తుపటం గీచి, ఇచ్చిన కొలతలు గుర్తించాలి.
(ఇచ్చిన కొలతలతో ΔABC త్రిభుజం నిర్మించగలం)




**సోపానం 2:** భు.భు.భు త్రిభుజ నియమం ఆధారంగా AB=4.5 సెం.మీ, BC=5.2 సెం.మీ మరియు AC=5 సెం.మీ కొలతలతో ΔABC నిర్మించాలి.




**సోపానం 3:** B కేంద్రంగా 5.4 సెం.మీ వ్యాసార్ధంతో ఒక చాపం, C కేంద్రంగా 4.8 సెం.మీ. వ్యాసార్ధంతో మరొక చాపం గీచి, 'B' శీర్షానికి ఎదురుగా D బిందువును గుర్తించాలి.




**సోపానం 4:** C, D మరియు A, D లను కలుపగా చతుర్భుజం ABCD వస్తుంది.




SCERT, TELANGANA

### Think, Discuss and Write

1. Can you draw the quadrilateral ABCD (given above) by constructing $\Delta ABD$ first and then fourth vertex 'C' ? Give reason .
2. Construct a quadrilateral PQRS with PQ = 3 cm, RS = 3 cm, PS = 7.5 cm, PR = 8cm and SQ = 4 cm. Justify your result.

## Exercise - 3.3

**Construct the quadrilateral with the measurements given below :**

(a) Quadrilateral GOLD; OL = 7.5 cm, GL = 6 cm, LD = 5 cm, DG = 5.5 cm and OD = 10 cm

(b) Quadrilateral PQRS PQ = 4.2 cm, QR = 3 cm, PS = 2.8 cm, PR = 4.5 cm and QS = 5 cm.

### 3.2.4 Construction : When the lengths of two adjacent sides and three angles are known (S.A.S.A.A)

We construct the quadrilateral required as before but as many angles are involved in the construction use a ruler and a compass for standard angles and a protractor for others.

**Example 6 :** Construct a quadrilateral PQRS, given that PQ = 4 cm, QR = 4.8 cm, $\angle P = 75^{o}$ $\angle Q = 100^{o}$ and $\angle R = 120^{o}$.

> The angles such as $0^{o}$, $30^{o}$, $45^{o}$, $60^{o}$, $90^{o}$, $120^{o}$ and $180^{o}$ are called standard angles.

**Solution :**




**Step 1 :** We draw a rough sketch of the quadrilateral and mark the given measurements. Select the proper instruments to construct angles.

**Step 2:** Construct $\Delta PQR$ using SAS property of construction with measures PQ = 4 cm, $\angle Q = 100^{o}$ and QR = 4.8 cm

(Why a dotted line is used to join PR ? This can be avoided in the next step).




SCERT, TELANGANA

**ఆలోచించి, చర్చించి, రాయండి**



1. ఉదాహరణలో ఇచ్చిన చతుర్భుజం ABCD గీయడానికి ముందుగా $\Delta$ ABD తో మొదలు పెట్టి నాల్గవ శీర్షం C ని గుర్తించగలరా? కారణాలు తెలపండి.
2. PQ=3 సెం.మీ, RS=3 సెం.మీ, PS=7.5 సెం.మీ, PR=8 సెం.మీ, మరియు SQ=4 సెం.మీ. కొలతలతో చతుర్భుజం PQRS నిర్మించండి. నిర్మాణం ఏ విధంగా చేస్తారో వివరించండి.



## అభ్యాసము - 3.3

**క్రింద ఇవ్వబడిన కొలతలను ఉపయోగించి కావల్సిన చతుర్భుజాలను ర్మించండి.**

(a) GOLD అనే చతుర్భుజంలో OL=7.5 సెం.మీ, GL=6 సెం.మీ, LD=5 సెం.మీ, DG=5.5 సెం.మీ. మరియు OD=10 సెం.మీ.

(b) PQRS చతుర్భుజంలో PQ=4.2 సెం.మీ, QR=3 సెం.మీ, PS=2.8 సెం.మీ, PR=4.5 సెం.మీ మరియు QS=5 సెం.మీ.

### 3.2.4 నిర్మాణం : రెండు ఆసన్న భుజాలు మరియు మూడు కోణాల కొలతలు ఇచ్చినపుడు (S.A.S.A.A)

కావలసిన చతుర్భుజ నిర్మాణాన్ని మనం ముందుగా చేసినట్లుగానే చేస్తాం. అయితే ఈ నిర్మాణంలో ఎక్కువ కోణాలను నిర్మించవలసి వున్నందున నిర్మాణంలో కొలబద్ద, వృత్తలేఖిని ఉపయోగించి ప్రామాణిక కోణాలను నిర్మిస్తాం. మిగిలిన సందర్భాలలో కోణమానిని వినియోగించుకోవచ్చు.

**ఉదాహరణ 6:** PQ=4 సెం.మీ, QR=4.8 సెం.మీ, P=$75^0$ $\angle Q=100^0$ మరియు $\angle R=120^0$ కొలతలతో PQRS చతుర్భుజం నిర్మించండి.

ప్రామాణిక కోణాలంటే $0^o$, $30^o$, $45^o$, $60^o$, $90^o$, $120^o$ మరియు $180^o$.

**నిర్మాణం:**

**సోపానం 1:** చతుర్భుజం యొక్క చిత్తు పటంను గీచి కొలతలు గుర్తించాలి. నిర్మాణానికి సరిపడే పరికరాలు ఎన్నుకోవాలి.




**సోపానం 2:** భు.కో.భు త్రిభుజ నియమం ఆధారంగా PQ=4 సెం.మీ, $\angle Q=100^0$ మరియు QR=4.8 సెం.మీ కొలతలతో $\Delta$PQR నిర్మించాలి.

(PR ను చుక్కల గీతతో కలిపాం. ఎందుకు? దీనిని తర్వాత సోపానంలో తొలగించవచ్చు).




SCERT, TELANGANA

**Step 3:** Construct $\angle P = 75^o$ and draw $\overrightarrow{PY}$

[Do you understand how $75^o$ is constructed?

(a) An arc is drawn from P. Let it intersect PQ at $P'$. With center $P'$ and with the same radius draw two arcs to cut at two points A, B which give $60^o$ and $120^o$ respectively.

(b) From A,B construct an angular bisector. Which cuts the arc at C, making $90^o$.

(c) From A, C construct angular bisector (median of $60^o$ and $90^o$) which is $75^o$.]




**Step 4:** Construct $\angle R = 120^o$ and draw $\overrightarrow{RZ}$ to meet $\overrightarrow{PY}$ at S.

PQRS is the required quadrilateral.




SCERT, TELANGANA

**సోపానం 3:** $\angle P=75^0$ కోణం నిర్మించి $\overrightarrow{PY}$ ను గీయాలి.

[$75^0$ కోణం ఎలా నిర్మిస్తారో తెల్సుకుందాం.

(a) P కేంద్రంగా కొంత వ్యాసార్ధంతో ఒక చాపం గీయాలి అది PQ ను వద్ద P' ఖండించింది అనుకొనుము. P' కేంద్రంగా అదే వ్యాసార్ధంతో మరి రెండు చాపములు గీస్తే అవి A, B ల వద్ద ఖండిస్తాయి. ఇచ్చట మనకు $60^0$ మరియు $120^0$ కోణం ఏర్పడుతుంది.

(b) A,B ల మధ్య కోణ సమద్విఖండన రేఖను గీస్తే అది మొదటి చాపాన్ని C వద్ద ఖండిస్తే అచ్చట $90^0$ కోణం అవుతుంది.

(c) A, C ల మధ్య తిరిగి కోణ సమద్విఖండన రేఖను గీస్తే ($60^0$ మరియు $90^0$ ల మధ్య) మనకు $75^0$ కోణం చేసే కోణ రేఖ $\overrightarrow{PY}$ వస్తుంది.




**సోపానం 4:** $\angle R=120^0$ కోణం నిర్మించాలి. కోణరేఖ $\overrightarrow{RZ}$ ముందుగా గీచిన కోణరేఖ $\overrightarrow{PY}$ ను S వద్ద ఖండిస్తుంది. మనకు కావలసిన చతుర్భుజం PQRS వస్తుంది.




SCERT, TELANGANA

### Think, Discuss and Write

1. Can you construct the above quadrilateral PQRS, if we have an angle of $100^{o}$ at P instead of $75^{o}$ Give reason.

2. Can you construct the quadrilateral PLAN if PL = 6 cm, LA = 9.5 cm, $\angle P = 75^{o}$, $\angle L = 15^{o}$ and $\angle A = 140^{o}$.

   (Draw a rough sketch in each case and analyse the figure) State the reasons for your conclusion.

**Example 7 :** Construct a parallelogram BELT, given that BE = 4.2 cm, EL = 5 cm, $\angle T = 45^{o}$.

**Solution :**

**Step 1:** Draw a rough sketch of the parallelogram BELT and mark the given measurements. (Are they are sufficient for construction ?)




**Analysis :**

Since the given measures are not sufficient for construction, we shall find the required measurements using the properties of a parallelogram.

As "Opposite angles of a parallelogram are equal" so $\angle E = \angle T = 45^{o}$ and

"The consecutive angles are supplementary" so $\angle L = 180^{o} - 45^{o} = 135^{o}$.

Thus $\angle B = \angle L = 135^{o}$

**Step 2 :** Construct $\Delta$BEL using SAS property of construction model with BE = 4.2 cm, $\angle E = 45^{o}$ and EL = 5 cm




SCERT, TELANGANA

**ఆలోచించి, చర్చించి, రాయండి**

1. పై ఉదాహరణలో ఇచ్చిన కొలతలలో $\angle P = 75^o$ కు బదులు $\angle P = 100^o$ తీసుకుంటే చతుర్భుజం PQRS నిర్మించగలరా? కారణాలు తెలపండి.
2. PL = 6 సెం.మీ., LA = 9.5 సెం.మీ., $\angle P = 75^o$, $\angle L = 15^o$ మరియు $\angle A = 140^o$ కొలతలతో చతుర్భుజం PLAN గీయలరా?

   (ప్రతి సందర్భంలోనూ చిత్తు పటాలను గీచి, కొలతలను విశ్లేషించండి.) మీ యొక్క సమాధానాలకు తగిన కారణాలు తెలపండి.

**ఉదాహరణ 7 :** BE = 4.2 సెం.మీ., EL = 5 సెం.మీ., $\angle T = 45^o$ కొలతలతో BELT అనే సమాంతర చతుర్భుజం నిర్మించండి.




**నిర్మాణం:**

**సోపానం 1:** BELT సమాంతర చతుర్భుజానికి చిత్తు పటం గీచి, ఇవ్వబడిన కొలతలు గుర్తించండి.

(నిర్మాణానికి ఈ కొలతలు సరిపోతాయా?)

**విశ్లేషణ:**

ఇచ్చిన కొలతలు పట నిర్మాణానికి చాలనందున సమాంతర చతుర్భుజ ధర్మాల ఆధారంగా మిగిలిన కొలతలు తెలుసుకోవాలి.

సమాంతర చతుర్భుజంలో ఎదుటి కోణాలు సమానం. కావున $\angle E = \angle T = 45^o$ అగును.

అదేవిధంగా ఆసన్న కోణాలు $\angle L = 180^o - 45^o = 135^o$.

అందుచే $\angle B = \angle L = 135^o$ అగును.

**సోపానం 2:** భు.కో.భు. త్రిభుజ నియమం ఆధారంగా $\Delta BEL$ త్రిభుజాన్ని BE = 4.2 సెం.మీ. $\angle E = 45^o$ మరియు EL = 5 సెం.మీ. కొలతలతో నిర్మించాలి.



**Step 3 :** Construct $\angle B = 135^{o}$ and draw $\overrightarrow{BY}$




**Step 4 :** Construct $\angle L = 135^{o}$ and draw $\overrightarrow{LN}$ to meet $\overrightarrow{BY}$ at T.

BELT is the required quadrilateral (i.e. parallelogram)






**Do This**

Construct the above parallelogram BELT by using other properties of parallelogram?



## Exercise - 3.4

**Construct quadrilaterals with the measurements given below :**

(a) Quadrilateral HELP with HE = 6cm, EL = 4.5 cm, $\angle H = 60^{o}$, $\angle E = 105^{o}$ and $\angle P = 120^{o}$.

(b) Parallelogram GRAM with GR = AM = 5 cm, RA = MG = 6.2 cm and $\angle R = 85^{o}$.

(c) Rectangle FLAG with sides FL = 6cm and LA = 4.2 cm.

**సోపానం 3:** $\angle B = 135^{o}$ కోణం నిర్మించి $\overrightarrow{BY}$ గీయాలి.




**సోపానం 4 :** $\angle L = 135^{o}$ కోణం నిర్మించి $\overleftrightarrow{LN}$ రేఖ $\overrightarrow{BY}$ రేఖను T వద్ద ఖండించునట్లు గీయాలి. మనకు కావల్సిన సమాంతర చతుర్భుజం BELT నిర్మించబడినది.






**ఇవి చేయండి**

BELT సమాంతర చతుర్భుజాన్ని, మరి ఏ ఇతర సమాంతర చతుర్భుజ ధర్మాల ఆధారంగా నిర్మించవచ్చో తెలిపి, నిర్మించి చూడండి.



## అభ్యాసం - 3.4

క్రింద ఇవ్వబడిన కొలతల ఆధారంగా కావాల్సిన చతుర్భుజాలను నిర్మించండి.

(a) చతుర్భుజం HELP లో HE=6 సెం.మీ., EL=4.5 సెం.మీ., $\angle H=60^{o}$, $\angle E=105^{o}$ మరియు $\angle P=120^{o}$.

(b) సమాంతర చతుర్భుజం GRAM లో GR=AM=5 సెం.మీ., RA=MG=6.2 సెం.మీ. మరియు $\angle R=85^{o}$.

(c) దీర్ఘచతురస్రం FLAG లో భుజం FL = 6 సెం.మీ. మరియు LA = 4.2 సెం.మీ.

SCERT, TELANGANA

### 3.2.5 Construction : When the lengths of three sides and two included angles are given (S.A.S.A.S)

We construct this type of quadrilateral by constructing a triangle with SAS property. Note particularly the included angles.

**Example 8 :** Construct a quadrilateral ABCD in which AB = 5cm, BC = 4.5 cm, CD = 6 cm, $\angle B = 100^o$ and $\angle C = 75^o$.

**Solution :**




**Step 1 :** Draw a rough sketch, as usual and mark the measurements given (Find whether these measures are sufficient to construct a quadrilateral or not? If yes, proceed)

**Step 2 :** Draw $\Delta ABC$ with measures AB= 5cm, $\angle B = 100^o$ and BC = 4.5 cm using SAS rule.




**Step 3 :** Construct $\angle C = 75^o$ and Draw $\overrightarrow{CY}$






SCERT, TELANGANA

### 3.2.5 నిర్మాణం: మూడు భుజాల కొలతలు, రెండు మధ్య కోణాలు ఇచ్చినపుడు (S.A.S.A.S)

ఇటువంటి చతుర్భుజాల నిర్మాణంలో మనం భు.కో.భు. త్రిభుజ నియమం ఆధారంగా త్రిభుజం నిర్మిస్తాం. ప్రధానంగా ఉమ్మడి కోణాలను తీసుకుంటాం.

**ఉదాహరణ 8:** AB = 5 సెం.మీ., BC = 4.5 సెం.మీ., CD = 6 సెం.మీ., $\angle B = 100^o$ మరియు $\angle C = 75^o$ కొలతలతో ABCD చతుర్భుజం నిర్మించండి.




**నిర్మాణం:**

**సోపానం 1:** ఇచ్చిన కొలతలను గుర్తిస్తూ మొదట చతుర్భుజం ABCD చిత్తు పటాన్ని గీయాలి.

(చతుర్భుజ నిర్మాణానికి ఈ కొలతలు సరిపోతాయా? సరిపోవా? సరిపోతే ముందుకు సాగుదాం)

**సోపానం 2:** AB= 5 సెం.మీ., $\angle B = 100^o$ మరియు BC = 4.5 సెం.మీ. కొలతలతో భు.కో.భు. త్రిభుజ నియమం ప్రకారం $\Delta ABC$ నిర్మించాలి.




**సోపానం 3:** $\angle C = 75^o$ కోణం నిర్మించి $\overrightarrow{CY}$ రేఖను గీయాలి.




SCERT, TELANGANA

**Step 4 :** With centre 'C' and radius 6 cm draw an arc to intersect $\overline{CY}$ at D. Join A, D. ABCD is the required quadrilateral.




## Think, Discuss and Write



Do you construct the above quadrilateral ABCD by taking BC as base instead of AB ? If So, draw a rough sketch and explain the various steps involved in the construction.



## Exercise - 3.5

Construct following quadrilaterals-

(a) Quadrilateral PQRS with PQ = 3.6cm, QR = 4.5 cm, RS = 5.6 cm, $\angle RQP = 135^o$ and $\angle SRQ = 60^o$.

(b) Quadrilateral LAMP with AM = MP = PL = 5cm, $\angle M = 90^o$ and $\angle P = 60^o$.

(c) Trapezium ABCD in which AB || CD, AB = 8 cm, BC = 6cm, CD = 4cm and $\angle B = 60^o$.

### 3.2.6 Construction of Special types Quadrilaterals :

### (a) Construction of a Rhombus :

**Example 9 :** Draw a rhombus ABCD in which diagonals AC = 4.5 cm and BD = 6 cm.

**Solution :**




**Step 1 :** Draw a rough sketch of rhombus ABCD and mark the given measurements. Are these measurements enough to construct the required figure ?

To examine this, we use one or other properties of rhombus to construct it.

SCERT, TELANGANA

**సోపానం 4:** 'C' కేంద్రంగా 6 సెం.మీ. వ్యాసార్థంతో ఒక చాపంను $\overline{CY}$ రేఖపై గీచి 'D' బిందువును గుర్తించాలి. A, D లను కలుపగా కావాల్సిన చతుర్భుజం ABCD నిర్మించబడినది.




**ఆలోచించి, చర్చించి, రాయండి**



పై ఉదాహరణలో ABCD చతుర్భుజాన్ని BC భూమిగా తీసుకొని (AB భూమిగా కాకుండా) నిర్మించగలరా? చిత్తుపటం గీచి నిర్మాణ సోపానాలను వివరించుము.



**అభ్యాసం - 3.5**

క్రింది చతుర్భుజాలను ఇవ్వబడిన కొలతలతో నిర్మించండి.

(a) PQRS చతుర్భుజంలో PQ $= 3.6$ సెం.మీ., QR $= 4.5$ సెం.మీ., RS $= 5.6$ సెం.మీ., $\angle RQP = 135^o$ మరియు $\angle SRQ = 60^o$.

(b) LAMP చతుర్భుజంలో AM = MP = PL = 5 సెం.మీ., $\angle M = 90^o$ మరియు $\angle P = 60^o$.

(c) ట్రెపీజియం (సమలంబ చతుర్భుజం ABCD నందు AB || CD, AB=8 సెం.మీ., BC=6 సెం.మీ. CD=4 సెం.మీ. మరియు $\angle B = 60^o$.

## 3.2.6 ప్రత్యేక చతుర్భుజ నిర్మాణాలు

### (a) రాంబస్ నిర్మాణం:

**ఉదాహరణ 9:** కర్ణములు AC = 4.5 సెం.మీ. మరియు BD = 6 సెం.మీ. కొలతలతో ABCD నిర్మించండి.




**నిర్మాణం:**

**సోపానం 1:** రాంబస్ ABCD యొక్క చిత్తుపటంను గీచి ఇచ్చిన కొలతలు గుర్తించాలి. (ఇచ్చిన కొలతలు కావలసిన రాంబస్ నిర్మాణానికి సరిపడేటట్లు ఉన్నాయా? పరిశీలించి రాంబస్ ధర్మాలను గుర్తుకు తెచ్చుకోండి.



SCERT, TELANGANA

**Analysis:** The diagonals of a rhombus bisect each other perpendicularly, $\overline{AC}$ and $\overline{BD}$ are diagonals of the rhombus ABCD. Which bisect each other at 'O'. i.e. $\angle AOB = 90^o$ and

$$OB = OD = \frac{BD}{2} = \frac{6}{2} = 3 \text{ cm}$$

Now proceed to step 2 for construction.




**Step 2:** Draw $\overline{AC}$ = 4.5 cm (one diagonal of the rhombus ABCD) and draw a perpendicular bisector $\overline{XY}$ of it and mark the point of intersection as 'O'.




**Step 3:** As the other diagonal $\overline{BD}$ is Perpendicular to $\overline{AC}$, $\overline{BD}$ is a part of $\overline{XY}$. So with centre 'O' and radius 3 cm (OB = OD = 3cm) draw two arcs on either sides of $\overline{AC}$ to cut $\overline{XY}$ at B and D.




SCERT, TELANGANA

**విశ్లేషణ:** రాంబస్‌లో కర్ణాలు పరస్పరం లంబ సమద్విఖండన చేసుకుంటాయి. రాంబస్ ABCD లో $\overline{AC}$, $\overline{BD}$ లు కర్ణాలు అవి 'O' వద్ద ఖండించుకున్నాయనుకుందాం. అంటే $\angle AOB = 90^{o}$ మరియు

$$OB = OD = \frac{BD}{2} = \frac{6}{2} = 3 \text{ సెం.మీ.}$$

ఇప్పుడు 2వ సోపానంకు వెళ్దాం.




**సోపానం 2:** $\overline{AC}$ = 4.5 సెం.మీ. కొలతతో రేఖాఖండం గీయాలి. (ఇది ABCD రాంబస్‌లో ఒక కర్ణం దానికి లంబ సమద్విఖండన రేఖ $\overline{XY}$ లను గీచి, ఖండన బిందువును 'O' అని గుర్తించాలి.




**సోపానం 3:** రెండవ కర్ణం $\overline{BD}$, మొదటి కర్ణం $\overline{AC}$ కు లంబంగా ఉంటుంది. కావున $\overline{BD}$, $\overline{XY}$ రేఖలో భాగం అవుతుంది. కావున 'O' కేంద్రంగా 3 సెం.మీ. (OB = OD = 3 సెం.మీ.) వ్యాసార్ధంతో రెండు చాపములు $\overline{AC}$ కు ఇరువైపులా గీయాలి. ఖండన బిందువులను B మరియు D అని గుర్తించాలి.




SCERT, TELANGANA

**Step 4:** Join A, B ; B, C ; C, D and D, A to complete the rhombus.




## Think, Discuss and Write



1. Can you construct the above quadrilateral (rhombus) taking BD as a base instead of AC? If not give reason.
2. Suppose the two diagonals of this rhombus are equal in length, what figure did you obtain? Draw a rough sketch for it. State reasons.



## Exercise - 3.6

**Construct quadrilaterals for measurements given below :**

(a) A rhombus CART with CR = 6 cm, AT = 4.8 cm

(b) A rhombus SOAP with SA = 4.3 cm, OP = 5 cm

(c) A square JUMP with diagonal 4.2 cm.

SCERT, TELANGANA

**సోపానం 4:** (i) A, B; B, C; C, D మరియు D, A లను కలుపగా ABCD రాంబస్ ఏర్పడుతుంది.




**ఆలోచించి, చర్చించి, రాయండి**



1. పై ఉదాహరణలో ABCD రాంబస్‌ను AC భూమిగా కాకుండా BD ని భూమిగా తీసుకొని నిర్మించగలరా? లేదంటే కారణాలు తెలపండి.
2. రాంబస్‌లో రెండు కర్ణాల పొడవులు సమానం అయితే ఏ పటం ఏర్పడుతుంది? చిత్తుపటం గీచి, తగు కారణాలను తెలపండి.



## అభ్యాసం - 3.6

క్రింద ఇవ్వబడిన కొలతలతో కావల్సిన చతుర్భుజాలు నిర్మించండి.

(a) రాంబస్ CART నందు CR = 6 సెం.మీ., AT = 4.8 సెం.మీ.

(b) రాంబస్ SOAP నందు SA = 4.3 సెం.మీ., OP = 5 సెం.మీ.

(c) చతురస్రం JUMP నందు కర్ణం 4.2 సెం.మీ.

SCERT, TELANGANA



## What we have discussed

1. Five independent measurements are required to draw a unique quadrilateral
2. A quadrilateral can be constructed uniquely, if
   (a) The lengths of four sides and one angle are given
   (b) The lengths of four sides and one diagonal are given
   (c) The lengths of three sides and two diagonals are given
   (d) The lengths of two adjacent sides and three angles are given
   (e) The lengths of three sides and two included angles are given
3. The two special quadrilaterals, namely rhombus and square can be constructed when two diagonals are given.

B6C5U8

## Note to Teachers:

Angles constructed by using compass are accurate and can be proved logically, where as the protractor can be used for measurement and verification. So let our students learn to construct all possible angles with the help of compass.

### Fun with Paper Cutting

**Tile and Smile**

Cut a quadrilateral from a paper as shown in the figure. Locate the mid points of its sides, and then cut along the segments joining successive mid points to give four triangles $T_1$, $T_2$, $T_3$, $T_4$ and a parallelogram P.

Can you show that the four triangular tiles make a parallelogram. How does the area of the parallelogram compare to the area of the original quadrilateral?




**Just for fun**

Qudrilateral + Quadrilateral = Parallelogram?

Fold a sheet of paper in half, and then use scissors to cut a pair of congruent quadrilaterals. Cut one of the quadrilateral along one of the diagonals, and cut the second quadrilateral along the other diagonal. Show that four triangles can be arranged to form a parallelogram.



SCERT, TELANGANA



## మనం ఏమి చర్చించాం

1. ఏకైక చతుర్భుజం నిర్మించాలంటే అయిదు స్వతంత్ర కొలతలు అవసరం.
2. చతుర్భుజాలు ఏకైకంగా నిర్మించడానికి మనం వాడే కొలతలు.
   - (a) నాలుగు భుజాల పొడవులు, ఒక కోణం కొలత ఇచ్చినపుడు
   - (b) నాలుగు భుజాల పొడవులు, ఒక కర్ణం కొలత ఇచ్చినపుడు
   - (c) మూడు భుజాల పొడవులు మరియు రెండు కర్ణాల కొలతలు ఇచ్చినపుడు
   - (d) రెండు ఆసన్న భుజాలు పొడవులు మరియు మూడు కోణాల కొలతలు ఇచ్చినపుడు
   - (e) మూడు భుజాల పొడవులు మరియు వాటి మధ్య రెండు కోణాలు ఇచ్చినపుడు
3. ప్రత్యేక చతుర్భుజాలైన రాంబస్ మరియు చతురస్రాలను వాటి రెండు కర్ణాల కొలతలు ఇచ్చినపుడు నిర్మించవచ్చు.

X1P2Z9

**ఉపాధ్యాయులకు సూచన:**

కోణముల నిర్మాణానికి వృత్తలేఖిని వాడితే అవి ఖచ్చితమైన పటాలుగా ఏర్పడడమే కాక తార్కికంగా నిరూపించవచ్చు. కోణమాని అనేది కోణాల కొలతలు సరిచూసుకోవడానికి మాత్రమే ఎక్కువగా ఉపయోగించాలి. అందుచే విద్యార్థులకు వృత్తలేఖిని ఎక్కువగా ఉపయోగించి అనుకూలమైన అన్ని రకాల కోణాలను నిర్మించే విధానాలను వివరంగా తెలియజేయాలి.

### కాగితం కత్తిరింపుతో తమాషాలు

**అమర్చి, ఆనందించు**

ఒక కాగితం నుండి ప్రక్క పటములో చూపిన విధంగా ఒక చతుర్భుజాన్ని కత్తిరించండి. భుజాల మధ్య బిందువులను గుర్తించి వరుస క్రమంలో కలిపి, కత్తిరించగా నాలుగు త్రిభుజాలు $T_1$, $T_2$, $T_3$, $T_4$ లు మరియు సమాంతర చతుర్భుజం P ఏర్పడుతుంది.




ఈ నాలుగు త్రిభుజాలతో సమాంతర చతుర్భుజాన్ని అమర్చగలరా?లి

**చిన్న తమాషా**

చతుర్భుజం + చతుర్భుజం = సమాంతర చతుర్భుజమా?

ఒక కాగితాన్ని మధ్యకు రెండు భాగాలుగా మడిచి, కత్తెరతో రెండు కుంభాకార చతుర్భుజాలను ఏర్పరచండి. మొదటి చతుర్భుజంలో ఒక కర్ణం వెంబడి కత్తిరించండి. రెండవ చతుర్భుజంలో రెండవ కర్ణం వెంబడి కత్తిరించండి. ఏర్పరచవచ్చునని చూపండి.



SCERT, TELANGANA

Chapter 4

# Exponents and Powers

S5S3E3

## 4.0 Introduction

We know that $3 \times 3 \times 3 \times 3 \times 3 \times 3 = 3^6$ and

$3 \times 3 \times 3 \times 3 \times 3 \times$ .................... (m times) $= 3^m$

(i) The estimated diameter of the sun is 1,40,00,00,000 m and

(ii) Mass of the sun is 1, 989, 100, 000, 000, 000, 000, 000, 000, 000, 000 kg

(iii) The distance from the Sun to Earth is 149, 600, 000, 000 m.

(iv) The universe is estimated to be about 12,000,000,000 years old.

(v) The earth has approximately 1,353,000,000 cubic km of sea water.

> In a chess board there are 64 boxes. Let us fill each square of a chess board is filled with grain like this. First box is filled with one grain and remaining boxes are filled in such a way that number of grains in a box is double of the previous box. Do you know how many number of grains required to fill all 64 boxes? It is 18,446,744,073,709,551,615.

Can we read, write and understand such large numbers? Try to recall how we have written these kinds of numbers using exponents.

1,40,00,00,000 m $= 1.4 \times 10^9$ m.

**We read $10^9$ as 10 raised to the power of 9.**






**Do This**

1. Simplify the following-

   (i) $3^7 \times 3^3$ (ii) $4 \times 4 \times 4 \times 4 \times 4$ (iii) $3^4 \times 4^3$

2. The distance between Hyderabad and Delhi is 1674.9 km by rail. How would you express this in centimeters? Also express this in the scientific form.

SCERT TELANGANA

అధ్యాయం **4**

M3P6D4

# ఘాతాంకాలు మరియు ఘాతాలు

## 4.0 పరిచయం

$3 \times 3 \times 3 \times 3 \times 3 \times 3 = 3^6$ మరియు

$3 \times 3 \times 3 \times 3 \times 3 \times$ .................... (m సార్లు) $= 3^m$ అని మనకు తెలుసు.

సూర్యుని వ్యాసం 1,40,00,00,000 మీ. గా అంచనా వేయబడింది. మరియు

సూర్యుని ద్రవ్యరాశి 1, 989, 100, 000, 000, 000, 000, 000, 000, 000, 000 కి.గ్రా.

సూర్యునికి భూమికి మధ్య గల దూరం 149, 600, 000, 000 మీ.

విశ్వం యొక్క వయస్సు 12,000,000,000 సంవత్సరాలుగా అంచనా వేయబడింది.

భూమి మీద 1,353,000,000 ఘన కి.మీ. నీరు గలదు. అని మీకు తెలుసా!

> చెస్ బోర్డులో 64 చదరాలుంటాయి. ఒక చెస్ బోర్డుపై ప్రతి చదరంలో ధాన్యపు గింజలు ఉంచబడినాయి. మొదటి చదరంలో ఒక గింజ ఉంచబడింది. మిగిలిన ప్రతీ చదరంలో దాని ముందున్న చదరంలోని గింజలకు రెట్టింపు ఉంచబడినాయి. ఇలా 64 చదరాలలో నింపడానికి ఎన్ని గింజలు కావాలో తెలుసా? ఇవి 18,446,744,073,709,551,615 గింజలు అవుతాయి.

ఇలాంటి సంఖ్యలను రాయడం, చదవడం, అర్థం చేసుకోవడం కష్టం అనిపించడం లేదా? ఇలాంటి వానిని ఘాతాంకాలను ఉపయోగించి ఎలా రాస్తామో గుర్తుకు తెచ్చుకోండి.

1,40,00,00,000 మీ. $= 1.4 \times 10^9$ మీ.

**$10^9$ ను 10 యొక్క 9 వ ఘాతమని చదువుతాం.**

ఘాతాంకము

భూమి ⟵ $10^9$



> **ఇవి చేయండి**
>
> 1. క్రింది వానిని సూక్ష్మీకరించండి.
>
>    (i) $3^7 \times 3^3$ (ii) $4 \times 4 \times 4 \times 4 \times 4$ (iii) $3^4 \times 4^3$
>
> 2. హైదరాబాద్ మరియు ఢిల్లీల మధ్య రైలు మార్గంలో దూరం 1674 కి.మీ. దీనిని సెంటీమీటర్లలోకి మార్చి ఘాతాంక రూపంలో రాయండి. దీనిని శాస్త్రీయ రూపంలో కూడా రాయండి.



SCERT, TELANGANA

## 4.1 Powers with Negative Exponents

Usually we write

Diameter of the sun = 1400000000 m = $1.4 \times 10^9$ m

Avagadro number = $6.023 \times 10^{23}$

These numbers are large numbers and conveniently represented in exponential form.

But how we represent very small numbers even less than unit in exponential form?

For example

Thickness of hair = 0.000005 m

Thickness of micro film = 0.000015 m

Let us observe how we can represent these numbers that are less than a unit.

Let us recall the following patterns from the earlier classes.

$10^3 = 10 \times 10 \times 10 = 1000$

$10^2 = 10 \times 10 = 100 = 1000/10$

$10^1 = 10 = 100/10$

$10^0 = 1 = 10/10$

$10^{-1} = ?$

As the exponent decreases by 1, the value becomes one-tenth of the previous value.

Continuing the above pattern we can say that $10^{-1} = \frac{1}{10}$

Similarly $10^{-2} = \frac{1}{10} \div 10 = \frac{1}{10} \times \frac{1}{10} = \frac{1}{100} = \frac{1}{10^2}$

$10^{-3} = \frac{1}{100} \div 10 = \frac{1}{100} \times \frac{1}{10} = \frac{1}{1000} = \frac{1}{10^3}$

From the above illustrations we can say $\frac{1}{10^n} = 10^{-n}$ *or* $\frac{1}{10^{-n}} = 10^n$

Observe the following table:

| 1 kilometre | 1 hectometre | 1 decametre | 1 metre | 1 decimeter | 1centimetre | 1 millimetre |
|---|---|---|---|---|---|---|
| 1000m | 100m | 10m | 1 m | $\frac{1}{10}$ m | $\frac{1}{100}$ m | $\frac{1}{1000}$ m |
| $10^3$ m | $10^2$ m | $10^1$m | $10^0$m | $10^{-1}$m | $10^{-2}$m | $10^{-3}$m |

SCERT, TELANGANA

## 4.1 ఋణ ఘాతాంకాలతో కూడిన ఘాతాలు

సాధారణంగా మనం

సూర్యుని వ్యాసం = 1,40,00,00,000 మీ. = $1.4\times10^9$ మీ.

అవగాడ్రో సంఖ్య = $6.023 \times 10^{23}$ అని వ్రాస్తాము.

ఈ సంఖ్యలు పెద్ద సంఖ్యలు కనుక వీటిని సులభంగా ఘాతాంక రూపంలో రాయగలిగాము. అయితే అతి చిన్న సంఖ్యలను అనగా ఒక ప్రమాణం కంటే మరీ చిన్న సంఖ్యలను ఘాతాంక రూపంలో ఎలా రాస్తాము? అలా రాయాలంటే మనకు ఏమి అవసరమవుతాయి?

ఉదాహరణకు

తల వెంట్రుక మందము = 0.000005 మీ.

మైక్రో ఫిల్మ్ యొక్క మందము = 0.000015 మీ.

ఒక ప్రమాణం కంటే అతి చిన్నవైన ఇలాంటి సంఖ్యలను ఘాతాంక రూపంలో ఎలా రాయవచ్చు. పరిశీలించండి.

క్రింది తరగతులలో చర్చించిన అమరికలను ఒకసారి గుర్తు తెచ్చుకోండి.

$10^3 = 10 \times 10 \times 10 = 1000$

$10^2 = 10 \times 10 = 100 = 1000/10$

$10^1 = 10 = 100/10$

$10^0 = 1 = 10/10$

$10^{-1} = ?$

> ఒక సంఖ్య యొక్క ఘాతాంకం 1 తగ్గిన ఆ సంఖ్య విలువ 10వ భాగం తగ్గుతుంది.

పై అమరికను అదేవిధంగా కొనసాగిస్తే $10^{-1} = \frac{1}{10}$ అని చెప్పగలము.

అదేవిధంగా $10^{-2} = \frac{1}{10} \div 10 = \frac{1}{10} \times \frac{1}{10} = \frac{1}{100} = \frac{1}{10^2}$

$10^{-3} = \frac{1}{100} \div 10 = \frac{1}{100} \times \frac{1}{10} = \frac{1}{1000} = \frac{1}{10^3}$

పై ఉదాహరణల నుంచి $\frac{1}{10^n} = 10^{-n}$ లేదా $\frac{1}{10^{-n}} = 10^n$ అని చెప్పగలము.

క్రింది పట్టికను పరిశీలించండి.

| 1 కి.మీ. | 1 హె.మీ. | 1 డె.మీ. | 1 మీ. | 1 డెసి.మీ. | 1 సెం.మీ. | 1 మి.మీ. |
|---|---|---|---|---|---|---|
| The votes polled to Snigdha are 24 out of 40 or 3 out of 5 in the simplified form. So percentage of votes are $\frac{3}{5} \times 100\% = 60\%$ | By other method<br>Out of 40 votes, number of votes for Snigdha are 24.<br>So out of 100 votes, number of votes polled to Snigdha $= \frac{24}{40} \times 100 = 60$<br>Out of 100 votes 60 are for her, so percentage of her votes = 60% |
|---|---|

Since all the students voted,

Percentage of votes for Snigdha + percentage of votes for Siri = 100%

60% + percentage of votes for Siri = 100%

Thus percentage of votes for Siri = 100% – 60% = 40%

## 5.1 Finding the increase or decrease percent

Consider the following situation.

- Class sizes have increased by 10%.
- House prices have dropped by 12%.
- $CO_2$ emissions need to fall by 25% by the year 2020.

Changes in quantities are often expressed as a percentage of the original quantity.

There are two different methods which can be used to solve increase or decrease in percentage problems. Let us see the following examples to understand this.

(1) A sales manager asked his team to increase the sales by 35% over previous month's sales which was ₹ 98,700. What is the target sales ?

| Sales in the previous month = ₹ 98,700.<br>35% of ₹ 98,700 = $\frac{35}{100} \times 98,700$<br>= ₹ 34545<br>Target sales for the month<br>= ₹ 98,700 + 34,545<br>= ₹ 1, 33, 245. | <u>Unitary method.</u><br>35% increase means,<br>₹ 100 increased to ₹ 135.<br>How much ₹ 98,700 will increase to?<br>Increased sales = ₹ $\frac{135}{100} \times 98,700$<br>= ₹ 1,33,245. |
|---|---|

Decrease percentage in price would imply the actual decrease followed by its subtraction from the original price.

SCERT, TELANGANA

శాతాలను మనం సాధారణ కొలమానంగా ఉపయోగించవచ్చును.

మొదటి ఉదాహరణలో మనం స్నిగ్ధ, సిరిలకు వచ్చిన ఓట్లను నిష్పత్తిలో పోల్చాము. దీనినే మనం శాతముతో కూడా పోల్చవచ్చును.

| | |
|---|---|
| స్నిగ్ధకు 40 ఓట్లలో 24 వచ్చాయి.<br>దీనినే మనం క్లుప్తంగా ప్రతీ 5 ఓట్లకు 3 ఓట్లు వచ్చాయి అని చెప్పవచ్చును.<br>వచ్చిన శాతం = $\frac{3}{5}\times 100\% = 60\%$ | **మరొక పద్ధతి**<br>40 ఓట్లలో స్నిగ్ధకు వచ్చిన ఓట్లు 24. కావున 100 ఓట్లలో స్నిగ్ధకు వచ్చిన ఓట్లు = $\frac{24}{40}\times 100 = 60$<br>కావున ప్రతీ 100 ఓట్లలో 60 ఓట్లు ఆమెకు వచ్చాయి అనగా ఆమెకు వచ్చిన ఓట్ల శాతం = 60% |

మొత్తం విద్యార్థులందరూ ఓటు వేశారు కనుక

స్నిగ్ధకు వచ్చిన ఓట్ల శాతం సిరికి వచ్చిన ఓట్ల శాతం + సిరికి వచ్చిన ఓట్ల శాతం = 100%

60% + సిరికి వచ్చిన ఓట్ల శాతం = 100%

సిరికి వచ్చిన ఓట్ల శాతం = 100% – 60% = 40%

### 5.1 శాతంలో పెరుగుదల లేదా తగ్గుదలను కనుగొనుట

క్రింది సందర్భాలను గమనించండి.

- తరగతిలోని విద్యార్థుల సంఖ్య 10 శాతం పెరిగినది.
- ఇంధ్ర ధరలు 12 శాతం పడిపోయినవి
- 2020 వ సంవత్సరం నాటికి $CO_2$ విడుదల 25% కి తగ్గవలసి ఉన్నది.

రాశులలోని మార్పులను తరచుగా మనం ఇచ్చిన రాశిలోని శాతంగా పేర్కొనడం జరుగుతుంది.

శాతములో పెరుగుదల లేదా తగ్గుదలను లెక్కించడానికి రెండు పద్ధతులు ఉన్నాయి. దీనిని అర్థం చేసుకోవడానికి క్రింది ఉదాహరణలను పరిశీలిద్దాము.

(1) ఒక కంపెనీ క్రిందటి నెల అమ్మకాలు మొత్తం ₹98,700. ఈ అమ్మకాల మొత్తాన్ని ఈ నెలలో 35% పెంచమని ఆ కంపెనీ అధికారి క్రింది సిబ్బందికి వివరించెను. ఆ సిబ్బంది ఈ నెలలో చేయవలసిన అమ్మకాల మొత్తం ఎంత?

| | |
|---|---|
| క్రిందటి నెల అమ్మకాలు = ₹ 98,700.<br>₹ 98,700 లలో 35% = $\frac{35}{100}\times 98,700$<br>= ₹ 34545<br>ఈ నెల అమ్మకాల మొత్తం<br>= ₹ 98,700 + 34,545<br>= ₹ 1, 33, 245. | **మరొక పద్ధతి**<br>35% పెరుగుదల అనగా<br>₹ 100 లో పెరుగుదల వలన ₹ 135.<br>₹ 98,700 పెరుగుదల వలన?<br>పెరగవలసిన అమ్మకాలు = ₹ $\frac{135}{100}\times 98,700$<br>= ₹ 1,33,245. |

శాతములో తగ్గుదల అనగా తగ్గించవలసిన మొత్తమును కనుగొని ఇచ్చిన మొత్తము నుండి దానిని తీసివేయాలి.



SCERT, TELANGANA

Let us consider one example to understand this.

The original price of shoes is ₹ 550. They are for sale with a reduction of 10%. What is the new sale price of the shoes?

Original price of shoes = ₹ 550.

Reduction = 10% of ₹ 550

$= \frac{10}{100} \times 550 =$ ₹ 55.

New sale price = original price – reduction

= ₹ 550 – ₹ 55 = ₹ 495.

### Think, Discuss and Write



1. Two times a number is 100% increase in the number. If we take half the number what would be the decrease in percent?
2. By what percent is ₹ 2000 less than ₹ 2400? Is it the same as the percent by which ₹ 2400 is more than ₹ 2000?



## Exercise - 5.1

1. Find the ratio of the following
   (i) Smita works in office for 6 hours and Kajal works for 8 hours in her office. Find the ratio of their working hours.
   (ii) One pot contains 8 litre of milk while other contains 750 milliliter.
   (iii) speed of a cycle is 15km/h and speed of the scooter is 30km/h.
2. If the compound ratio of 5:8 and 3:7 is 45:x. Find the value of x.
3. If the compound ratio of 7:5 and 8:x is 84:60. Find x.
4. The compound ratio of 3:4 and the inverse ratio of 4:5 is 45:x. Find x.
5. In a primary school there shall be 3 teachers to 60 students. If there are 400 students enrolled in the school, how many teachers should be there in the school in the same ratio?
6. In the adjacent ΔABC, write all possible ratios by taking measures of sides pair wise.




(Hint : Ratio of AB : BC = 8 : 6)

SCERT, TELANGANA

దీనిని అర్థం చేసుకొనుటకు ఈ క్రింది ఉదాహరణను పరిశీలించండి.

(2) ఒక జత బూట్ల ధర ₹ 550. వాటి అమ్మకంపై 10% తగ్గింపు ఉన్న, ఆ బూట్ల అమ్మకం ధర ఎంత?

బూట్ల ధర = ₹ 550.

తగ్గింపు = ₹ 550పై 10% తగ్గింపు

$= \frac{10}{100} \times 550 = ₹\ 55.$

అమ్మకపు ధర = అసలు ధర – తగ్గింపు

$= ₹\ 550 - ₹\ 55 = ₹\ 495.$

## ఆలోచించి, చర్చించి, రాయండి



1. ఒక సంఖ్యకు రెండు రెట్లు అనగా ఆ సంఖ్యలో పెరుగుదల 100% . మనం ఆ సంఖ్యలో సగటు తీసుకొన్న దానిలో తగ్గుదల శాతం ఎంత?
2. ₹ 2400 కన్నా ₹ 2000 అనేది ఎంత శాతం తక్కువ. అలాగే ₹ 2000 లు కంటే ₹ 2400 లు ఎంత శాతం ఎక్కువ? ఈ రెండు శాతములు సమానమేనా?



## అభ్యాసం - 5.1

1. క్రింది వాటికి నిష్పత్తులను కనుగొనుము.
   (i) స్మిత తన కార్యాలయంలో రోజుకు 6 గంటలు పని చేయును. కాజల్ తన కార్యాలయంలో రోజుకు 8 గంటలు పని చేయును. అయిన వారి పని గంటల నిష్పత్తిని కనుగొనుము.
   (ii) ఒక కుండలో 8 లీట్ల పాలు, మరొక దానిలో 750 మి.లీ. పాలు ఉన్నాయి. వాటి నిష్పత్తి ఎంత?
   (iii) ఒక సైకిల్ వేగం గంటకు 15 కి.మీ. ఒక స్కూటర్ వేగం గంటకు 30 కి.మీ. వాటి వేగముల నిష్పత్తి ఎంత?
2. 5 : 8 మరియు 3 : 7 ల బహుళ నిష్పత్తి 45 : x అయిన x విలువ ఎంత?
3. 7 : 5 మరియు 8 : x ల బహుళ నిష్పత్తి 84 : 60 అయిన x విలువ ఎంత?
4. 3 : 4 మరియు 4 : 5 యొక్క విలోమ నిష్పత్తుల బహుళ నిష్పత్తి 45 : x అయిన x విలువ ఎంత?
5. ఒక ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండవలెను. ఆ పాఠశాలలో 400 మంది విద్యార్థులు చేరిన ఇదే నిష్పత్తిలో ఎంత మంది ఉపాధ్యాయులు కావలెను?
6. ఇచ్చిన పటంలో ABC ఒక త్రిభుజం, ప్రతీసారి ఒక జత భుజాల కొలతలు తీసుకుంటూ రాయడానికి వీలైన అన్ని నిష్పత్తులను రాయండి.

   (**సూచన:** AB : BC భుజాల నిష్పత్తి 8 : 6)




SCERT TELANGANA

7. If 9 out of 24 students scored below 75% marks in a test. Find the ratio of student scored below 75% marks to the student scored 75% and above marks.

8. Find the ratio of number of vowels in the word' MISSISSIPPI' to the number of consonants in the simplest form.

9. Rajendra and Rehana own a business. Rehana receives 25% of the profit in each month. If Rehana received ₹ 2080 in particular month , what is the total profit in that month ?

10. In triangle ABC, AB = 2.2 cm, BC = 1.5 cm and AC = 2.3 cm. In triangle XYZ, XY = 4.4 cm, YZ = 3 cm and XZ = 4.6 cm. Find the ratio AB : XY, BC : YZ, AC : XZ. Are the lengths of corresponding sides of ΔABC and ΔXYZ in proportion?

    [Hint : Any two triangles are said to be in proportion, if their corresponding sides are in the same ratio]

11. Madhuri went to a super market. The price changes are as follows. The price of rice reduced by 5% jam and fruits reduced by 8% and oil and dal increased by 10%. Help Madhuri to find the changed prices in the given table.

| Item | Original price/kg | Changed price |
|---|---|---|
| Rice | ₹ 30 | |
| Jam | ₹ 100 | |
| Apples | ₹ 280 | |
| Oil | ₹ 120 | |
| Dal | ₹ 80 | |

12. There were 2075 members enrolled in the club during last year. This year enrolment is decreased by 4% .
    (a) Find the decrease in enrolment.
    (b) How many members are enrolled during this year?

13. A farmer obtained a yielding of 1720 bags of cotton last year. This year she expects her crop to be 20% more. How many bags of cotton does she expect this year?

14. Points P and Q are both on the line segment AB and on the same side of its midpoint. P divides AB in the ratio 2 : 3, and Q divides AB in the ratio 3 : 4. If PQ = 2, then find the length of the line segment AB.

## 5.2 Finding discounts

In big shops and super markets we see price tag of the articles. Do you know what do we call them? This is called **marked price (M.P.)** of the article. Prices of the items are marked according to the price list quoted by the factory which is called **List price or catalogue price or marked price**



SCERT, TELANGANA

7. 24 మంది విద్యార్థులలో 9 మందికి ఒక పరీక్షలో 75% కంటే తక్కువ మార్కులు వచ్చినవి 75% కంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల సంఖ్యకు, 75% కంటే ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల సంఖ్యకు గల నిష్పత్తి ఎంత?

8. MISSISSIPPI అనే పదంలోని అచ్చుల సంఖ్యకు, హల్లుల సంఖ్యకు నిష్పత్తి కనుగొని, దానిని కనిష్ఠ పదాలలో తెలపండి.

9. రాజేంద్ర, రెహానాలు ఒక వ్యాపారము చేయుచున్నారు. రెహానా ప్రతీ నెల వచ్చిన లాభంలో 25% తీసుకుంటుంది. ఒక నెలలో రెహానా తీసుకున్న మొత్తం ₹ 2080 అయిన ఆ నెలలో వారికి వచ్చిన మొత్తం లాభంను కనుగొనండి.

10. $\Delta ABC$ లో AB=2.2 సెం.మీ., BC=1.5 సెం.మీ. మరియు AC=2.3 సెం.మీ. $\Delta XYZ$ లో XY=4.4సెం.మీ. YZ = 3 సెం.మీ. మరియు XZ = 4.6 సెం.మీ. అయిన AB : XY, BC : YZ, AC : XZ లను కనుగొనండి. $\Delta ABC$ భుజాల కొలతలు, $\Delta XYZ$ భుజాల కొలతలలో అనుపాతంలో ఉన్నాయా?

(సూచన: రెండు త్రిభుజములలో సదృశ భుజాలు ఒకే నిష్పత్తిలో వున్న ఆ త్రిభుజాలు అనుపాతంలో ఉండునని చెప్పవచ్చును)

11. మాధురి ఒక సూపర్ మార్కెట్‌కు పోగా అక్కడ సరుకుల మారిన ధరలు ఇలా ఉన్నాయి. బియ్యం ధరలో 5% తగ్గుదల, జామ్ మరియు పండ్లపై 8% పెరుగదల తగ్గుదల మరియు నూనె, పప్పులపై 10% పెరుగుదల వున్నవి. అయిన ఆ మారిన ధరలు కనుగొనుటకు మాధురికి సహాయం చేయండి.

| వస్తువు | అసలు ధర | మారిన ధర |
|---|---|---|
| బియ్యం | ₹ 30 | |
| జామ్ | ₹ 100 | |
| యాపిల్ పళ్ళు | ₹ 280 | |
| నూనె | ₹ 120 | |
| పప్పు | ₹ 80 | |

12. ఒక క్లబ్‌లో క్రిందటి సంవత్సరం 2075 మంది చేరినారు. ఈ సంవత్సరం చేరిన వారి సంఖ్య 4% తగ్గిన
(a) తగ్గిన వారి సంఖ్యను (b) ఈ సంవత్సరం చేరిన వారి సంఖ్యను కనుగొనుము.

13. ఒక రైతుకు గత సంవత్సరం ప్రతి పంటలో 1720 బస్తాల దిగుబడి వచ్చినది. ఈ సంవత్సరంలో ఆమె ప్రతి పంటపై దిగుబడి 20% ఎక్కువ వచ్చునని భావించుచున్నది. అయిన ఈ సంవత్సరం ఆమె ఎన్ని బస్తాల దిగుబడిని ఆశిస్తున్నది.

14. P, Q లు AB రేఖాఖండంపై, $\overline{AB}$ యొక్క మధ్య బిందువుకు ఒకే వైపునకు గల బిందువులు. P బిందువు $\overline{AB}$ ను 2 : 3 లో, Q బిందువు $\overline{AB}$ ను 3 : 4 లో విభజించుచున్నవి. PQ = 2 సెం.మీ. అయిన AB రేఖాఖండపు పొడవును కనుగొనుము.

## 5.2 రుసుము (డిస్కౌంట్)లను కనుగొనుట

పెద్ద పెద్ద షాపులలో మరియు సూపర్ మార్కెట్లలో వస్తువులకు ధరల సూచీలను ఏర్పాటు చేస్తారు? ఆ ధరలను ఏమంటారో మీకు తెలుసా? ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన వస్తువులకు వారు ఇచ్చిన జాబితాల ప్రకారం ధరలను నిర్ణయిస్తారు. దీనినే మనం **జాబితా ధర లేదా క్యాటలాగు ధర లేదా ప్రకటన ధర అంటారు.**



SCERT TELANGANA

Ravi went to shop to buy a book. Printed price of the book is ₹ 80. But shop owner gave him a discount of 15%. How much amount has Ravi paid to buy the book?

In our daily life we come across so many situations where we are given a price discount on the articles.

Price discount is also called Rebate. It is given on marked price or List Price.

Now in the above example Ravi was given 15% discount. Printed price is ₹ 80. Then the discount will be $\frac{15}{100} \times 80 =$ ₹ 12. So the amount he has to pay is ₹ 80 – ₹ 12 = ₹ 68.

Let us see few more examples.

**Example:1** A cycle is marked at ₹ 3600 and sold for ₹ 3312. What is the discount and discount percentage ?

**Solution:** Discount = marked price – sale price

= ₹ 3600 – ₹ 3312 = ₹ 288



Since discount is calculated on marked price. For calculating the discount percentage we use M.P. as the base.

On marked price of ₹ 3600, the discount is ₹ 288

On marked price of ₹ 100, how much will the discount be?

Discount percent = $\frac{288}{3600} \times 100 = 8\%$

We can also find discount when discount percent is given.

**Example:2** The marked price of a ceiling fan is ₹ 1600 and the shop keeper allows a discount of 6% on it. Find its selling price.

**Solution:**

| Raju solved it like this. | Latha solved it in a different way. |
|---|---|
| Discount = 6% of ₹ 1600<br>= $\frac{6}{100} \times 1600 =$ ₹96<br>Selling Price = Marked price – discount<br>= ₹ 1600 – ₹ 96<br>= ₹ 1504. | 6% decrease means<br>₹ 100 decreased to ₹ 94<br>So ₹ 1600 decreased to?<br>Selling price = $\frac{94}{100} \times 1600 =$ ₹1504 |



SCERT TELANGANA

రవి ఒక వస్తువును కొనుటకు దుకాణమునకు వెళ్ళెను. ఆ పుస్తకంపై ముద్రించి వున్న ధర ₹ 80. ఆ షాపు యజమాని దానిపై 15% రుసుము ఇచ్చిన ఆ పుస్తకమును కొనుటకు రవి ఎంత సొమ్ము చెల్లించవలెను.

ఇలా మన దైనందిన జీవితంలో అనేక సందర్భాలలో మనకు వస్తువులపై రుసుము అనగా తగ్గింపు లభిస్తుంది.

ఈ ధరల తగ్గింపునే రుసుము లేదా మొదరా అని కూడా అంటారు. దీనిని ప్రకటన వెల లేదా జాబితా వెలపై నిర్ణయిస్తారు.

పై ఉదాహరణలో రవికి 15% రుసుము లభించినది. ముద్రిత వెల ₹ 80. అప్పుడు రుసుము $\frac{15}{100} \times 80 =$ ₹ 12.

కావున రవి చెల్లించవలసిన మొత్తం ₹ 80 – ₹ 12 = ₹ 68.

మరికొన్ని ఉదాహరణలను గమనించండి.

**ఉదాహరణ 1:** ఒక సైకిల్ ప్రకటన వెల ₹ 3600 మరియు అమ్మకపు వెల ₹ 3312 అయిన దానిపై తగ్గింపును తగ్గింపు శాతమును కనుగొనండి.

**సాధన:** రుసుము = ప్రకటన వెల – అమ్మకపు వెల

= ₹ 3600 – ₹ 3312 = ₹ 288



రుసుమును ఎల్లప్పుడూ ప్రకటన వెలపై లెక్కించెదరు. కావున రుసుము శాతం కనుగొనుటకు ప్రకటన వెలను తీసుకోవాలి.

ప్రకటన వెల ₹ 3600 అయిన రుసుము ₹ 288

ప్రకటన వెల ₹ 100 అయిన రుసుము ఎంత?

తగ్గింపు శాతం = $\frac{288}{3600} \times 100 = 8\%$

అలాగే రుసుము శాతమును ఇచ్చిన రుసుమును కూడా కనుగొనవచ్చును.

**ఉదాహరణ 2:** ఒక పంకా (ఫ్యాన్) ప్రకటన వెల ₹ 1600. అమ్మకందారు దానిపై 6% రుసుము ఇచ్చిన దాని అమ్మకం వెల ఎంత?

**సాధన:**

రాజు దానిని ఈ విధంగా లెక్కించెను.

రుసుము = ₹ 1600పై 6%

= $\frac{6}{100} \times 1600 =$ ₹96

అమ్మకం వెల = ప్రకటన వెల – రుసుము

= ₹ 1600 – ₹ 96

= ₹ 1504.

లత దీనిని వేరొక పద్ధతిలో లెక్కించినది.

6% తగ్గుదల అనగా

₹ 100 తగ్గుదల తర్వాత ₹ 94, అమ్మకం వెల

₹ 1600 తగ్గుదల తరువాత?

అమ్మకం వెల = $\frac{94}{100} \times 1600 =$ ₹1504

SCERT, TELANGANA



**Try These**

1. Fill the selling price for each.

| Item | Marked price in ₹ | Discount % | Selling price in ₹ |
|---|---|---|---|
|  | 450 | 7% | |
|  | 560 | 9% | |
|  | 250 | 5% | |
|  | 15000 | 15% | |

**Example: 3** Neelima went to a shop to buy a dress. Marked price of the dress is ₹ 1000. Shop owner gave a discount of 20% and then 5%. Find the single discount equivalent to these two successive discounts.

**Solution:** Marked price of the article = ₹ 1000.

Percentage of first discount = 20%

First Discount = 20% of 1000

$$= \frac{20}{100} \times 1000 = ₹\ 200$$

Price after first discount = ₹ 1000 – ₹ 200

= ₹ 800.

Percentage of second discount = 5%

Second discount = 5% of ₹ 800

$$= \frac{5}{100} \times 800 = ₹\ 40$$

Price after second discount = ₹ 800 – ₹ 40 = ₹ 760.

Net selling price = ₹ 760.

20% discount means ₹ 100 is decreased to ₹ 80.

5% discount means ₹ 100 is decreased to ₹ 95.

∴ Net selling price

$$= 1000 \times \frac{80}{100} \times \frac{95}{100}$$

= ₹ 760

SCERT, TELANGANA



## ప్రయత్నించండి

1. క్రింది పట్టికలో అమ్మకం ధరలను రాయండి.

| వస్తువు | ప్రకటన వెల (₹ లలో) | రుసుము % | అమ్మకం వెల (₹ లలో) |
|---|---|---|---|
|  | 450 | 7% | |
|  | 560 | 9% | |
|  | 250 | 5% | |
|  | 15000 | 15% | |

**ఉదాహరణ 3:** నీలిమ బట్టలు కొనుటకు ఒక దుకాణమునకు వెళ్ళినది. ఆమె ఎంచుకున్న దుస్తుల ప్రకటన వెల ₹1000. దుకాణదారు మొదట 20% తరువాత 5% రుసుము ఇచ్చెను అయిన ఆమెకు మొత్తం మీద ఎంత శాతం రుసుము లభించినదో కనుగొనండి.

**సాధన:** దుస్తుల ప్రకటన వెల = ₹ 1000.

మొదటి రుసుము శాతం = 20%

మొదటి తగ్గింపు = 20% of 1000

$= \frac{20}{100} \times 1000 = ₹\ 200$

మొదటి రుసుము తరువాత ధర = ₹ 1000 – ₹ 200

= ₹ 800.

రెండవ రుసుము శాతం = 5%

రెండవ రుసుము = 5% of ₹ 800

$= \frac{5}{100} \times 800 = ₹\ 40$

రెండవ రుసుము తరువాత ధర = ₹ 800 – ₹ 40 = ₹ 760.

అయిన అమ్మకపు ధర = ₹ 760.

> 20% రుసుము అనగా ₹ 100 ధర ₹ 80 కి తగ్గింపు
>
> 5% రుసుము అనగా ₹ 100 ధర ₹ 95 కి తగ్గింపు
>
> ∴ మొత్తంపై అమ్మకపు ధర
>
> $= 1000 \times \frac{80}{100} \times \frac{95}{100}$
>
> = ₹ 760

SCERT, TELANGANA

Single discount equivalent to given discounts = ₹ 1000 – ₹ 760 = ₹ 240.

For ₹ 1000 the discount amount is ₹ 240

Percentage of discount given at a time = $\frac{240}{1000} \times 100 = 24\%$

What do you observe? Is the given single discount percentage is equivalent to the percentage of two given successive discounts.

**Think, Discuss and Write**



Preeti went to a shop to buy a dress. Its marked price is ₹ 2500. Shop owner gave 5% discount on it. On further insistence, he gave 3% more discount. What will be the final discount she obtained? Will it be equal to a single discount of 8%? Think, discuss with your friends and write it in your note book.

## 5.3 Estimation in percentages

Your bill in a shop is ₹ 477.80 and the shop keeper gives a discount of 15%. How would you estimate the amount to be paid?

Round off the bill to the nearest tens.₹ 477.80 are rounded off to ₹ 480.

Then find 10% of this amount. It is ₹ 48. Take half of this. It is ₹ 24. So discount amount is ₹ 48 + ₹ 24 = ₹ 72. Amount to be paid approximately around ₹ 410.



**Try These**

(i) Estimate 20% of ₹ 357.30 (ii) Estimate 15% of ₹ 375.50

## 5.4 Profit and Loss

Prices related to buying and selling (Profit and Loss)

Observe the following situations.

- Sita bought a chair for ₹ 750 and sold it for ₹ 900.
- Mary bought 10g of gold for ₹ 25000 in last year and sold it for ₹ 30,000 in this year.
- Rahim bought a bicycle for ₹ 1600 and next year he sold it for ₹ 1400.
- Anitha purchased a car for ₹ 4.8 lakh and sold it for ₹ 4.1 lakh after 2 years.
- Hari purchased a house for ₹ 9 lakh and incurred an expenditure of ₹ 1 lakh for its repairs. He sold it for ₹ 10.7 lakh.

SCERT, TELANGANA

ఇచ్చి రెండు రుసుములకు సమానమైన ఏకైక రుసుము = ₹ 1000 – ₹ 760 = ₹ 240.

₹ 1000 పై లభించిన మొత్తం రుసుము ₹ 240

₹ 240 పై లభించే రుసుము = $\frac{240}{1000} \times 100 = 24\%$

మీరు ఏమి గమనించారు? ఆమెకు లభించిన రుసుము శాతం విడి, విడి రుసుము శాతములకు సమానమా?

**ఆలోచించి, చర్చించి, రాయండి**



ప్రీతి బట్టలు కొనుటకు ఒక దుకాణమునకు వెళ్ళినది. ఆమె ఎంచుకున్న దుస్తుల ప్రకటన వెల ₹ 2500. దుకాణాదారుడు మొదట 5% రుసుము ఇచ్చినాడు మరలా అదుగగా మరొక 3% రుసుము ఇచ్చినాడు. అయిన ఆమెకు లభించిన మొత్తం రుసుము శాతం ఎంత? అది 8% కి సమానంగా వుంటుందా? ఆలోచించి మీ మిత్రులతో చర్చించి నోట్ పుస్తకంలో రాయండి.

## 5.3 శాతములను అంచనా వేయడం

ఒక దుకాణంలో మీరు చేసిన కొనుగోలు మొత్తం ₹ 477.80. దుకాణాదారుడు మీకు 15% తగ్గించిన మీరు చెల్లించవలసిన మొత్తంను ఎలా అంచనా వేస్తారు?

బిల్లును దగ్గర పదులకు సవరించుము. ₹ 477.80 లు ₹ 480 కి సవరించబడినది.

ఇప్పుడు దానిలో 10% లెక్కకట్టుము. అది ₹ 48. దాని సగము లెక్కించుము అది ₹ 24. కనుక కావలసిన తగ్గింపు మొం ₹ 48 + ₹ 24 = ₹ 72. చెల్లించవలసిన మొత్తం సుమారుగా ₹ 410.



**ప్రయత్నించండి**

(i) ₹ 357.30 లో 20% అంచనా వేయండి. (ii) ₹ 375.50 లకు 15% అంచనా వేయండి.

## 5.4 లాభ నష్టములు

అమ్మకములు మరియు కొనుగోళ్ళకు సంబంధించిన ధరలు (లాభ నష్టములు)

క్రింది సందర్భాలను పరిశీలించండి.

- సీత ఒక కుర్చీని ₹ 750 లకు కొని ₹ 900 లకు అమ్మినది.
- మేరి గత సంవత్సరం 10 గ్రాముల బంగారమును ₹ 25000 లకు కొని ఈ సంవత్సరం ₹ 30,000 లకు అమ్మినది.
- రహీమ్ ఒక సైకిల్‌ను ₹ 1600 లకు కొని తరువాత సంవత్సరం ₹ 1400 లకు అమ్మెను.
- అనిత ఒక కారును ₹ 4.8 లక్షలకు కొని రెండు సంవత్సరాల తరవాత ₹ 4.1 లక్షలకు అమ్మెను.
- హరి ఒక ఇంటిని ₹ 9 లక్షలకు కొని, దాని మరమ్మతుల నిమిత్తం ₹ ఒక లక్ష ఖర్చు పెట్టెను. దానిని తరవాత ₹ 10.7 లక్షలకు అమ్మెను.

SCERT, TELANGANA

In the first four examples profit or loss is known by finding the difference between cost price and selling price.

But in the last example, what is the profit obtained by Hari? Is it ₹ 1.7 lakh? Obviously not. He incurred some additional expenditure on it before selling. What do we call such expenditures?

Some times the shop keeper has to spend on additional expenses like transportation, maintenance, labour, repair, commission, rent of godown etc. in addition to the price paid to buy an article. Such additional expenses are called **overhead expenses** and are to be added to the Cost price. Profit or loss is always calculated on this resultant cost price.

### Think, Discuss and Write



What happens if cost price = selling price. Do we get any such situations in our daily life?

It is easy to find profit % or loss % in the above situations. But it will be more meaningful if we express them in percentages. Profit % is an example of **increase percent** of cost price and loss % is an example of **decrease percent of cost price**.

Let us see some more examples.

**Example 4:** Radhika deals with second-hand goods. She bought a second hand refrigerator for ₹ 5000. She spends ₹ 100 on transportation and ₹ 500 on its repair. She sells the refrigerator for ₹ 7000.

Find (i) the total cost price of the refrigerator (ii) profit or loss percent.

**Solution:** (i) Total cost price = purchasing price+ transportation charges+ repair charges

= ₹ (5000 + 100 + 500) = ₹ 5600

So the total cost price is ₹ 5600.

(ii) Selling price is ₹ 7000. Here Selling price > cost price, so there is a profit.

Profit = selling price – cost price = ₹ 7000 – ₹ 5600 = ₹ 1400.

On cost price of ₹ 5600 profit is ₹ 1400

If cost price is ₹ 100, profit will be?

$$\text{Profit percent} = \frac{1400}{5600} \times 100 = 25\%$$

**Example 5:** Vinay bought a flat for ₹ 4,50,000. He spent ₹ 10,000 on its paintings and repair. Then he sold it for ₹ 4,25,500. Find his gain or loss and also its percent.

**Solution:** Total cost price = purchasing price+ repair charges.

= ₹ (4,50,000 + 10,000) = ₹ 4,60,000.

SCERT TELANGANA

మొదటి నాలుగు ఉదాహరణలతో లాభం లేదా నష్టం అనేది వాటి అమ్మకపు వెల మరియు కొన్నవెలల భేదం కనుగొనుట ద్వారా తెలుసుకోవచ్చును.

చివరి ఉదాహరణలో, హరికి వచ్చిన లాభం ఎంత? ₹ 1.7 లక్షలు లాభమా? కాదు కదా! దానిని అమ్మడానికి ముందర కొన్నవెల కాకుండా అదనంగా కొంత సొమ్మును ఖర్చు పెట్టెను. అటువంటి ఖర్చులను మనం ఏమని పిలుస్తాము?

కొన్నిసార్లు దుకాణదారుల వస్తువులను కొన్నవెలతో పాటు కొన్ని అదనపు ఖర్చులు అనగా రవాణా, నిల్వ చేయడం (గోడౌన్‌లకు), కూలీలు, మరమ్మతులు, కమీషన్‌లు మొదలగునవి చేయవలసి వస్తుంది. అటువంటి ఖర్చులను మనం అదనపు ఖర్చులు అంటాము. వీటిని కొన్నవెలకు కలపాలి. అప్పుడు లాభ నష్టాలను ఈ మొత్తం కొన్నవెలపై లెక్కిస్తాము.

**ఆలోచించి, చర్చించి, రాయండి**



అమ్మినవెల కొన్నవెల సమానమైతే ఏమి జరుగుతుంది? మన నిత్య జీవితంలో అటువంటి పరిస్థితులు వస్తాయా?

పై సందర్భాలలో లాభం లేదా నష్టం కనుగొనుట చాలా తేలిక, కాని వాటినని శాత రూపంలలో తెలిపితే మరింత అర్థవంతంగా ఉంటుంది. లాభం అనేది కొన్నవెలపై పెరుగుదల శాతం మరియు నష్టం అనేది కొన్నవెలపై తగ్గుదల శాతము.

**ఉదాహరణ 4:** రాధిక పాత వస్తువులను కొని అమ్మే వ్యాపారం చేయును. ఆమె ఒక పాత రిఫ్రిజిరేటర్‌ను ₹ 5000 లకు కొని ₹ 100 రవాణాకు, ₹ 500 మరమ్మతులకు ఖర్చు చేసెను. దానిని ఆమె ₹ 7000 లకు అమ్మిన (i) ఆ రిఫ్రిజిరేటర్ కొన్నవెలకు (ii) లాభ శాతం లేదా నష్ట శాతంను కనుగొనుము.

**సాధన:** (i) కొన్నవెల మొత్తం = కొన్న ధర + రవాణా ఖర్చు + మరమ్మతు ఖర్చులు

$= ₹\ (5000 + 100 + 500) = ₹\ 5600$

కావున కొన్నవెల మొత్తం ₹ 5600.

(ii) అమ్మకపు వెల ₹ 7000. ఇక్కడ అమ్మకపు వెల > కొన్నవెల, కావున లాభం వస్తుంది.

లాభం = అమ్మిన వెల – కొన్నవెల $= ₹\ 7000 - ₹\ 5600 = ₹\ 1400$.

కొన్నవెల ₹ 5600 అయిన లాభం ₹ 1400

కొన్నవెల ₹ 100 అయిన లాభం ఎంత?

లాభ శాతం $= \dfrac{1400}{5600} \times 100 = 25\%$

**ఉదాహరణ 5:** వినయ్ ఒక ప్లాట్‌ను ₹ 4,50,000 లకు కొని దాని మరమ్మతులు, రంగులు వేయడానికి ₹ 10,000 ఖర్చు చేసెను. తరువాత దానిని ₹ 4,25,500 లకు అమ్మిన అతనికి లాభమా, నష్టమా? ఎంత శాతము?

**సాధన:** మొత్తం కొన్నవెల = కొన్నవెల + మరమ్మతులు

$= ₹\ (4,50,000 + 10,000) = ₹\ 4,60,000$.

SCERT, TELANGANA

Selling price is ₹ 4,25,500. Here we can observe Selling price < cost price. So there is a loss.

Loss = cost price – selling price

= ₹ 4,60,000 – ₹ 4,25,500 = ₹ 34,500.

For cost price of ₹ 4, 60, 000 loss is ₹ 34,500 if its cost price is ₹ 100 what will the loss percentage be?

$$\text{Loss percent} = \frac{34,500}{4,60,000} \times 100 = 7.5\%$$

**Example 6:** Venkanna purchased 50 dozen bananas for ₹ 1250. He incurred transportation charges of ₹ 250. He could not sell five dozen bananas as they were spoiled. He sold the remaining bananas at ₹ 35 for each dozen. Will he get a profit or a loss? Find profit or loss percent.

**Solution:** Total cost price = Cost price of bananas + Transportation charges

= ₹ 1250 + ₹ 250 = ₹ 1500.

Number of dozens of bananas sold = Number of dozens purchased – number of dozens rotten

= 50 – 5 = 45 dozens

Selling price = ₹ 35 × 45 = ₹ 1575

Clearly selling price > cost price so it is a profit.

Profit = selling price – cost price

= ₹ 1575 – ₹ 1500 = ₹ 75

On cost price of ₹ 1500 profit is ₹ 75

The profit on the cost price of ₹ 100 is the percentage of profit.

$$\text{Therefore, profit percent} = \frac{75}{1500} \times 100 = 5\%$$

**Example 7::** Malik sells two tables for ₹ 3000 each. He gains 20% on one table and on the other he loses 20%. Find his gain or loss percent on the whole transaction.

SCERT, TELANGANA

అమ్మకపు వెల ₹ 4,25,500. ఇక్కడ అమ్మకపు వెల < కొన్నవెల, కావున నష్టం వస్తుంది.

నష్టం = కొన్నవెల – అమ్మిన వెల

$= ₹\ 4,60,000 - ₹\ 4,25,500 = ₹\ 34,500.$

కొన్నవెల ₹ 4, 60, 000 అయిన నష్టం ₹ 34,500, కొన్నవెల ₹ 100 అయిన నష్టం ఎంత?

నష్ట శాతం $= \dfrac{34,500}{4,60,000} \times 100 = 7.5\%$

**ఉదాహరణ 6:** వెంకన్న 50 డజన్ల అరటి పళ్ళను ₹ 1250 కి కొనెను. అతను రవాణా ఖర్చులకు ₹ 250 ఖర్చు చేసెను. 5 డజన్ల అరటి పళ్ళు కుళ్ళిపోవుట వలన వాటిని అమ్మలేకపోయెను. మిగిలిన అరటి పళ్ళను డజను ₹ 35 లకు అమ్మిన అతనికి లాభమా, నష్టమా? ఎంత శాతం?

**సాధన:** మొత్తం కొన్నవెల = అరటి పళ్ళు కొన్నవెల + రవాణా ఖర్చులు

$= ₹\ 1250 + ₹\ 250 = ₹\ 1500.$

అమ్మిన అరటి పళ్ళు = కొన్న అరటి పళ్ళు – పాడైనవి

= 50 – 5 = 45 డజన్లు

కొన్నవెల $= ₹\ 35 \times 45 = ₹\ 1575$

ఇక్కడ అమ్మిన వెల > కొన్నవెల, కావున లాభం వచ్చును.

లాభం = అమ్మిన వెల – కొన్నవెల

$= ₹\ 1575 - ₹\ 1500 = ₹\ 75$

కొన్నవెల ₹ 1500 లకు లాభం ₹ 75

కొన్నవెల ₹ 100 అయిన లాభం?

లాభ శాతం $= \dfrac{75}{1500} \times 100 = 5\%$

**ఉదాహరణ 7:** మాలిక్ రెండు టేబుళ్ళను ఒక్కొక్కటి ₹ 3000 లకు అమ్మెను. ఒక టేబుల్‌పై 20% లాభం, మరొక దానిపై 20% నష్టం వచ్చిన, మొత్తం మీద అతనికి లాభమా? నష్టమా? ఎంత శాతం?

SCERT, TELANGANA

**Solution:**

For first table

Selling Price = ₹ 3000

Profit percent = 20%

profit percent means increased percent on cost price

Selling price is ₹ 120 when Cost price is ₹ 100

When selling price is ₹ 3000 what will be the cost price?

Cost price = ₹ $100 \times \frac{3000}{120}$ = ₹ 2500

For second table

Selling price = ₹ 3000

Loss percent = 20%

Loss percent means decreased percent on cost price

Selling price is ₹ 80 when cost price is ₹ 100

When selling price is ₹ 3000 what will be the cost price?

Cost price = ₹ $100 \times \frac{3000}{80}$ = ₹ 3750

Total cost price on two tables = ₹ 2500 + ₹ 3750 = ₹ 6250

Total selling price on two tables = ₹ 3000 + ₹ 3000 = ₹ 6000.

Since cost price > selling price. So there is a loss

Loss = cost price – selling price = ₹ 6250 – ₹ 6000 = ₹ 250

On cost price of ₹ 6250 loss is ₹ 250

On cost price of ₹ 100 what will be the loss?

Loss percent = $250 \times \frac{100}{6250} = 4\%$

So there is a loss of 4% on the whole transaction.

**Think, Discuss and Write**



A shop keeper sold two TV sets at ₹ 9,900 each. He sold one at a profit of 10% and the other at a loss of 10%. On the whole whether he gets profit or loss. If so what is its percentage?

## 5.5 Sales Tax / Value Added Tax (VAT)

Government collects taxes on every sale. This is called VAT. Shop keepers collect this from the customers and pay it to the Government. Why does the government charge taxes like this? Do you know? With the taxes collected, government does several welfare activities.

SCERT, TELANGANA

సాధన:

మొదటి టేబుల్

అమ్మిన వెల = ₹ 3000

లాభ శాతం = 20%

లాభ శాతం అనగా కొన్నవెలపై పెరుగుదల శాతం

అమ్మకపు వెల ₹ 120 అయిన కొన్నవెల ₹ 100

అమ్మకపు వెల ₹ 3000 అయిన కొన్నవెల?

కొన్నవెల $= ₹\ 100 \times \frac{3000}{120} = ₹\ 2500$

రెండవ టేబుల్

అమ్మిన వెల = ₹ 3000

నష్ట శాతం = 20%

నష్ట శాతం అనగా కొన్నవెలపై తగ్గుదల శాతం

అమ్మకపు వెల ₹ 80 అయిన కొన్నవెల ₹ 100

అమ్మకపు వెల ₹ 3000 అయిన కొన్నవెల

కొన్నవెల $= ₹\ 100 \times \frac{3000}{80} = ₹\ 3750$

రెండు టేబుళ్ళ కొన్నవెల = ₹ 2500 + ₹ 3750 = ₹ 6250

రెండు టేబుళ్ళ అమ్మకం వెల = ₹ 3000 + ₹ 3000 = ₹ 6000.

ఇక్కడ, కొన్నవెల > అమ్మిన వెల, కావున నష్టం వస్తుంది.

నష్టం = కొన్నవెల – అమ్మిన వెల = ₹ 6250 – ₹ 6000 = ₹ 250

కొన్నవెల ₹ 6250 అయిన నష్టం ₹ 250

కొన్నవెల ₹ 100 అయిన నష్టం ఎంత?

నష్ట శాతం $= 250 \times \frac{100}{6250} = 4\%$

అనగా మొత్తం మీద అతనికి 4% నష్టం వచ్చును.

**ఆలోచించి, చర్చించి, రాయండి**



ఒక దుకాణదారుడు రెండు TV లను ఒక్కొక్కటి ₹ 9,900 లకు అమ్మెను. మొదటి దానిపై 10% లాభం, రెండవ దానిపై 10% నష్టం వచ్చిన అతనికి మొత్తం మీద లాభమా? నష్టమా?

## 5.5 అమ్మకపు పన్ను/ విలువ ఆధారిత పన్ను (Value Added Tax-VAT)

ప్రభుత్వం వారు వస్తువుల అమ్మకాలపై పన్ను వసూలు చేయును. దీనినే మనం విలువ ఆధారిత పన్ను (VAT) అంటాము. దుకాణదారుడు మన నుండి అంటే వినియోగదారుల నుండి ఈ పన్ను వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించును. అసలు ప్రభుత్వం ఈ పన్నులను ఎందుకు వేస్తుందో మీకు తెలుసా? ఇలా వసూలు చేసిన పన్ను మొత్తాలతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తుంది.

SCERT TELANGANA

Sales tax is levied on the sale of movable goods. VAT is imposed on goods only and not services and it has replaced sales tax. The percent of VAT is different for different items. In general, on the essential commodities, there is an exemption from VAT, 1% on bullion and precious stones, 5% on industrial inputs and capital goods and items of mass consumption. For all other items it is 14.5%. ( Rates were fixed by Government of India in 2012).

VAT is charged on the Selling Price of an item and will be included in the bill. VAT is an increase percent of selling price. Observe the following VAT added bill.

Ganapati went to a medical shop to buy medicines for his mother. The shop keeper gave the bill which appears like this. Bill amount was ₹ 372.18. It contains 5% VAT.

(i) Find the bill amount before VAT was added.

Tax Invoice No. : 2012?301549007214 Date : 15-09-2012 20:48:31

Name : Ganpathi Age : 35 Gender : M Doc: Dr. Aiman Do.Reg. No. :

Cus.ID:20121301549000617 Add: Sainathpura)

| S. | Product | Mfgr | Sch | Batch | Exp. | MRP. | Rate | Qty | Amount |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | BETATROP TAB | SUN | H | BSK4198 | 12-14 | 5.9 | 5.9 | 60 | 318.60 |
| 2. | ECOSPRIN 150 MG TAB | USV | H | 04004652 | 05-14 | 0.4242857 | 0.38 | 42 | 16.04 |
| 3. | LASIX 40 MG TAB | AVENTIS | H | 0212016 | 03-16 | 0.44733334 | 0.40 | 15 | 6.04 |
| 4. | ELDERVIT PLUS CAD | ELDER | C | SE0022008 | 08-13 | 2.3333333 | 2.10 | 15 | 31.5 |

Amount saved : 41.35 VAT ON ₹ 354.45 @ 5% = 17.72 Total : 372.18

Rounded Total : 372.00

From the bill copy it is clear that the actual bill amount = ₹ 354.45 and VAT @ 5% = ₹17.72

**Example 8:** The cost of a pair of shoes is ₹ 450. The sales tax charged was 6%. Find the bill amount.

**Solution:** On ₹ 100 the sales tax paid is ₹ 6.

On ₹ 450 the tax to be paid is?

Sales tax paid = ₹ $\frac{6}{100} \times 450$ = ₹ 27.

Bill amount = Cost of item + sales tax = ₹ 450 + ₹ 27 = ₹ 477.

## 5.6 Goods and Service Tax (GST)

It is a single indirect tax on the supply of goods and services. It was introduced in July 2017 by abolishing a variety of taxes such as sales tax and excise prevailed in India. Under GST, tax is imposed on the basis of value addition at each stage of the movement of goods and services.



SCERT, TELANGANA

అమ్మకం పన్ను అనేది రవాణా చేసే సరుకులపై మాత్రమే వేస్తారు. వ్యాట్ (VAT) అనేది కేవలం సరుకులపై వేసే పన్ను. దీనిని సేవలపై వేరు. అమ్మకం పన్నునే ఇప్పుడు VAT గా మార్చారు. ఇది అన్ని వస్తువులకు ఒకేలా ఉండదు. నిత్యావసర వస్తువులపై VAT ఉండదు. 2012 సంవత్సరం నాటికి బంగారం, వజ్రాలు మొదలైన వాటిపై 1%, పారిశ్రామిక ఉత్పత్తుల పెట్టుబడి సరుకులు, ఎక్కువ వినియోగమున్న వస్తువులపై 5% మిగిలిన అన్ని ఇతర వస్తువులపై 14.5% పన్నును కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ VAT ను ఎప్పుడూ అమ్మకపు పన్నుపై లెక్కిస్తారు. ఇంకా ఇది మనం కట్టే బిల్లులో కలిపి ఉంటుంది. VAT అనేది అమ్మకపు వెలపై పెరుగుదల శాతం ఈ క్రింద వచ్చిన బిల్లును పరిశీలించండి. VAT కలిపిన బిల్లు.
గణపతి ఒక మందుల దుకాణంలో తన తల్లికి మందులు కొనెను. దుకాణదారుడు ఇచ్చిన బిల్లు ఈ క్రింది విధంగా వుంటుంది. బిల్లు మొత్తం ₹ 372.18. దీనిలో 5% VAT కలపబడి ఉన్నది.
VAT కలపకు ముందు గల బిల్లు మొత్తం కనుగొనండి.

Tax Invoice No. : 2012?301549007214 Date : 15-09-2012 20:48:31

Name : Ganpathi Age : 35 Gender : Doc:dr Do.Reg. No. :

Cus.ID:20121301549000617 Add: Sainathpura)

| S. | Product | Mfgr | Sch | Batch | Exp. | MRP. | Rate | Qty | Amount |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | BETATROP TAB | SUN | H | BSK4198 | 12-14 | 5.9 | 5.9 | 60 | 318.60 |
| 2. | ECOSPRIN 150 MG TAB | USV | H | 04004652 | 05-14 | 0.4242857 | 0.38 | 42 | 16.04 |
| 3. | LASIX 40 MG TAB | AVENTIS | H | 0212016 | 03-16 | 0.44733334 | 0.40 | 15 | 6.04 |
| 4. | ELDERVIT PLUS CAD | ELDER | C | SE0022008 | 08-13 | 2.3333333 | 2.10 | 15 | 31.5 |

VAT ON ₹ 354.45 @ 5% = 17.72 Total : 372.18
Rounded Total : 372.00

బిల్లును పరిశీలించిన బిల్లు మొత్తం = ₹ 354.45 ,VAT @ 5% = ₹17.72

**ఉదాహరణ 8:** ఒక జత బూట్లు ₹ 450. దానిపై 6% అమ్మకపు పన్ను విధించిన కట్టవలసిన బిల్లు మొత్తం ఎంత?

**సాధన:** ₹ 100 లపై అమ్మకం పన్ను ₹ 6.

₹ 450 పై అమ్మకం పన్ను ఎంత?

అమ్మకం పన్ను = ₹ $\frac{6}{100} \times 450$ = ₹ 27.

బిల్లు మొత్తం = వస్తువు ఖరీదు + అమ్మకం పన్ను = ₹ 450 + ₹ 27 = ₹ 477.

## 5.6 వస్తువు సేవా పన్ను (Goods and Service Tax- GST)

ఇది వస్తువుల మరియు సేవల సరఫరాపై ఒకే పరోక్ష పన్ను. భారతదేశంలో విక్రయ పన్ను మరియు ఎక్సైజ్ లాంటి అనేక రకాల పన్నులను రద్దు చేయడం ద్వారా ఇది 2017 జులైలో ప్రవేశపెట్టబడింది. GST పరిధిలో, వస్తువుల మరియు సేవల యొక్క కదలిక ప్రతి దశలో విలువ జోడింపు ఆధారంగా పన్ను విధించబడుతుంది.



SCERT, TELANGANA

Different slabs of tax rates such as 3%, 5%, 12%, 18% and 28% are imposed on almost all the goods and services. This slab is same throughout the country. In prescribed slabs 50% of the amount goes to central government and the other 50% goes to state government.

**Example:9** Vignesh went to a general store to buy some items for his family. The shop keeper gave the bill which appears as follows.

Bill amount was ₹ 2200. It contains 18% GST. Find the bill amount before GST was added and Also find CGST and SGST share amount in GST?

| **Name of Item** | **Quantity** | **Rate Per kg** | **Amount (₹)** |
|---|---|---|---|
| Rice | 10 | 100 | 1000 |
| Washing Powder | 3 | 100 | 300 |
| Pulses | 6 | 150 | 900 |
| **TOTAL** | | | **2200** |

**Solution:** Bill amount including GST = ₹ 2200

Value of GST = 18%

Value of GST in the bill amount = $2200 \times \frac{18}{100}$ = ₹ 396

Total Bill amount before GST = ₹ 2200 – ₹ 396 = ₹ 1804

The percentage of CGST in GST = 50%

The percentage of SGST in GST = 50%

The value of CGST in GST amount = $396 \times \frac{50}{100}$ = ₹ 198

Similarly the value of SGST in GST amount = $396 \times \frac{50}{100}$ = ₹ 198

**Example: 10** The cost of a pair of shoes is ₹1000. The GST charged was 5%. Find the bill amount.

**Solution:** On ₹ 100 the GST paid is ₹ 5.

On ₹ 1000 the tax to be paid is?

GST tax paid = ₹ $\frac{5}{100} \times 1000$ = ₹ 50

Bill amount = Cost of item + GST = ₹1000 + ₹50 = ₹ 1050.

## Exercise - 5.2

1. In the year 2012, it was estimated that there were 36.4 crore Internet users worldwide. In the next ten years, that number will be increased by 125%. Estimate the number of Internet users worldwide in 2022.

SCERT, TELANGANA

పన్ను రేట్లు వివిధ స్లాబులు 3%, 5%, 12%, 18% మరియు 28% దాదాపు అన్ని వస్తువులు మరియు సేవల మీద విధించబడతాయి. ఈ స్లాబ్ దేశ వ్యాప్తంగా ఉంటుంది. నిర్ణయించిన స్లాబులలో 50% కేంద్ర ప్రభుత్వానికి మరియు 50% రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతుంది.

**ఉదాహరణ 9:** విగ్నేశ్ సరుకుల దుకాణమునకు వెళ్ళి సబ్బులకు సంబంధించిన వస్తువులను కొన్నాడు. దుకాణదారుడు ఇచ్చిన బిల్లులో ఈ క్రింది విధంగా ఉన్నది. బిల్లు మొత్తం ₹ 2200 దీనిలో 18% వస్తు సేవా పన్ను (GST) కలపబడింది. అయితే GST కలపక ముందు బిల్లు మొత్తం కనుగొనండి. GST లోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల విలువలు ఎంతెంత?

| వస్తువు పేరు | పరిమాణం | రేటు కి.గ్రా. | మొత్తం |
|---|---|---|---|
| బియ్యం | 10 కి.గ్రా. | 100 | 1000 |
| సర్ఫు ప్యాకెట్లు | 3 కి.గ్రా. | 100 | 300 |
| పప్పులు/ విత్తనాలు | 6 కి.గ్రా. | 150 | 900 |
| **బిల్లు మొత్తం** | | | **2200** |

**సాధన:**

బిల్లు మొత్తం విలువ = ₹ 2200

బిల్లులో GST విలువ = 18%

$= 2200 \times \frac{18}{100} =$ ₹ 396

GST కలపక ముందు బిల్లు మొత్తం = 2200 − ₹ 396 = ₹ 1804

GST లో కేంద్రం (CGST) వాటా = 50%

GST లో రాష్ట్రం (SGST) వాటా = 50%

GST లో కేంద్రం (CGST) వాటా విలువ $= 396 \times \frac{50}{100} =$ ₹ 198

GST లో రాష్ట్రం (SGST) వాటా విలువ $= 396 \times \frac{50}{100} =$ ₹ 198

**ఉదాహరణ 10:** ఒక జత బూట్లు ₹1000. దానిపై 5% GST విధించిన కట్టవలసిన బిల్లు మొత్తం ఎంత?

**సాధన:** ₹ 100 పై GST ₹ 5

₹ 1000 పై GST ఎంత?

GST = ₹ $\frac{5}{100} \times 1000 =$ ₹ 50

బిల్లు మొత్తం = వస్తువు ఖరీదు + GST = ₹1000 + ₹50 = ₹ 1050.



**అభ్యాసం – 5.2**

1. 2012 వ సంవత్సరంలో ప్రపంచం మొత్తం మీద అంతర్జాలం (Internet) ఉపయోగించే వారి సంఖ్య 36.4 కోట్లుగా అంచనా వేయడమైనది. వచ్చే 10 సంవత్సరాలలో ఈ సంఖ్య 125% పెరుగునని అంచనా వేయబడినది. అయిన 2022వ సంవత్సరంలో అంతర్జాలంను ఉపయోగిస్తారని అంచనా వేయబడిన, వారి సంఖ్య ఎంత?

SCERT, TELANGANA

2. An owner increases the rent of his house by 5% at the end of each year. If currently its rent is ₹ 2500 per month, how much will be the rent after 2 years?
3. On Monday, the value of a company's shares was ₹ 7.50. The price increased by 6% on Tuesday, decreased by 1.5% on Wednesday, and decreased by 2% on Thursday. Find the value of each share when trade opened on Friday.
4. With most of the Xerox machines, you can reduce or enlarge your original by entering a percentage for the copy. Reshma wanted to enlarge a 2 cm by 4 cm drawing. She set the Xerox machine for 150% and copied her drawing. What will be the dimensions of the copy of the drawing be?
5. The printed price of a book is ₹ 150. And discount is 15%. Find the actual amount to be paid.
6. The marked price of a gift item is ₹ 176 and sold it for ₹ 165. Find the discount percent.
7. A shop keeper purchased 200 bulbs for ₹ 10 each. However 5 bulbs were fused and put them into scrap. The remaining were sold at ₹ 12 each. Find the gain or loss percent.
8. Complete the following table with appropriate entries (Wherever possible)

| S. No. | Cost Price (C.P.) | Expenses | Selling Price(S.P.) | Profit | Loss | Profit Percentage | Loss Percentage |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ₹ 750 | ₹ 50 | | ₹ 80 | | | |
| 2 | ₹ 4500 | ₹ 500 | | | ₹ 1,000 | | |
| 3 | ₹ 46,000 | ₹ 4000 | ₹ 60,000 | | | | |
| 4 | ₹ 300 | ₹ 50 | | | | 12% | |
| 5 | ₹ 330 | ₹ 20 | | | | | 10% |

9. A table was sold for ₹ 2,142 at a gain of 5%. At what price should it be sold to gain 10%.
10. Gopi sold a watch to Ibrahim at 12% gain and Ibrahim sold it to John at a loss of 5%. If John paid ₹ 1,330, then find how much did Gopi sold it?
11. Madhu and Kavitha purchased a new house for ₹ 3,20,000. Due to some economic problems they sold the house for ₹ 2, 80,000.
Find (a) The loss incurred (b) the loss percentage.
12. A pre-owned car show-room owner bought a second hand car for ₹ 1,50,000. He spent ₹ 20,000 on repairs and painting, then sold it for ₹ 2,00,000. Find whether he gets profit or loss. If so, what percent?
13. Lalitha took a parcel from a hotel to celebrate her birthday with her friends. It was billed with ₹ 1,450 including 5% VAT. Lalitha asked for some discount, the hotel owner gave 8% discount on the bill amount. Now find the actual amount that lalitha has to pay to the hotel owner.

SCERT, TELANGANA

2. ఒక గృహ యజమాని తన ఇంటి అద్దెను ప్రతీ సంవత్సరం 5% పెంచును. ప్రస్తుతం ఆ ఇంటి అద్దె ₹ 2500 అయిన రెండు సంవత్సరాల తరవాత ఆ ఇంటి అద్దె ఎంత?
3. ఒక కంపెనీ విలువ సోమవారం నాడు ₹ 7.50, మంగళవారం నాడు అది 6% పెరిగి, బుధవారం నాడు 1.5% తగ్గినది. మరల గురువారం నాడు 2% తగ్గిన, శుక్రవారం నాడు ఉదయం ఆ షేర్ విలువ ఎంత?
4. చాలా జిరాక్స్ యంత్రాలలో ప్రతీసారి పరిమాణ శాతంను మార్చడం ద్వారా ఇచ్చిన ప్రతి యొక్క పరిమాణంను పెంచడం లేదా తగ్గించడం చేయవచ్చును. రేష్మా తన వద్దనున్న 2 సెం.మీ., 4 సెం.మీ. బొమ్మను పరిమాణం పెంచాలని కోరుకున్నది. ఆమె జిరాక్స్ యంత్రంలో 150% వేసి దాని ప్రతిని తీసుకొన్నది. అయిన ఆమెకు లభించిన ప్రతిలోని బొమ్మ పొడవు, వెడల్పులను కనుగొనుము.
5. ఒక పుస్తకం ముద్రిత వెల ₹ 150, దానిపై 15% రుసుము లభించిన ఆ పుస్తకంను కొనుటకు ఎంత మొత్తం చెల్లించవలెను?
6. ఒక కానుక ప్రకటన వెల ₹ 176, దానిని దుకాణదారుడు మీకు ₹ 165 లకు అమ్మిన మీకు లభించిన రుసుమును, రుసుము శాతంను కనుగొనండి.
7. ఒక దుకాణదారుడు ప్రతీ బల్బు ₹ 10 చొప్పున 200 బల్బులను కొనెను. కాని అందులో 5 బల్బుల కాలిపోయినందున వాటిని బయట పడేసినాడు. మిగిలిన బల్బులను ఒక్కొక్కటి ₹ 12 చొప్పున అమ్మిన మొత్తం మీద అతనికి లాభమా? నష్టమా? ఎంత శాతం?
8. ఈ క్రింది పట్టికలో సరైన గడులను అవసరమైన చోట మాత్రమే నింపుము.

| క్ర.సం. | కొన్నవెల | అదనపు ఖర్చులు | అమ్మకపు వెల | లాభం | నష్టం | లాభ శాతం | నష్ట శాతం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ₹ 750 | ₹50 | | ₹ 80 | ////// | | ////// |
| 2 | ₹ 4500 | ₹500 | | ////// | ₹ 1,000 | ////// | |
| 3 | ₹ 46,000 | ₹4000 | ₹ 60,000 | | | | |
| 4 | ₹ 300 | ₹50 | | | ////// | 12% | ////// |
| 5 | ₹ 330 | ₹20 | | ////// | | | 10% |

9. ఒక బల్లను ₹ 2,142 లకు అమ్మగా 5% లాభం వచ్చెను. దానిపై 10% లాభం రావలెనన్న దానిని ఎంతకు అమ్మవలెను?
10. గోపి ఒక గడియారంను 12% లాభమునకు ఇబ్రహీమ్ అమ్మెను. ఇబ్రహీమ్ దానిని 5% నష్టమునకు జాన్‌కు అమ్మెను. జాన్ ఆ గడియారమునకు ₹ 1,330 చెల్లించిన గోపి ఆ గడియారంను ఎంతకు అమ్మెను?
11. మధు మరియు కవిత ఒక క్రొత్త ఇంటిని ₹ 3,20,000 లకు కొనిరి. కొన్ని ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆ ఇంటిని ₹ 2, 80,000 లకు అమ్మిన (a) వారికి ఇచ్చిన నష్టమును (b) నష్ట శాతమును కనుగొనుము.
12. ఒక పాత కార్లను కొని, అమ్మే దుకాణదారుడు ఒక పాత కారును ₹ 1,50,000 లకు కొని దాని మరమ్మతులు మరియు రంగు వేయుటకు ₹ 20,000 ఖర్చు చేసెను. అతడు ఆ కారును ₹ 2,00,000 లకు అమ్మిన అతనికి లాభమా? నష్టమా? ఎంత శాతం?
13. లలిత తన పుట్టిన రోజును స్నేహితులతో జరుపుకొనుటకు హోటల్ నుండి పార్సెల్ తెప్పించినది. 5% VAT తో కలిపి ₹ 1,450 బిల్లు వేయబడినది. హొటల్ వారు బిల్లు మొత్తంపై 8% రుసుము ఇచ్చిన లలిత హోటల్ వారికి కట్టవలసిన మొత్తంను కనుగొనుము.

SCERT, TELANGANA

14. If GST is included in the price, find the actual price of each of the following.

| S. No. | Item | GST% | Bill amount(in ₹) | Original Price( in ₹) |
|---|---|---|---|---|
| (i) | Diamond | 3% | ₹ 10,300 | |
| (ii) | Pressure cooker | 12% | ₹ 3,360 | |
| (iii) | Face powder | 28% | ₹ 256 | |

15. A Cellphone Company fixed the price of a cellphone as ₹ 4500. A dealer purchased a cell phone on which he paid 12% GST. additionally. How much did the dealer paid as GST? What is the purchase price of Cellphone?

16. A Super-Bazar prices an item in rupees and paise so that when 4% sales tax is added, no rounding is necessary because the result is exactly in 'n' rupees, where 'n' is a positive integer. Find the smallest value of 'n'.

## 5.7 Compound Interest

Interest is the money paid by bank or post office when money is deposited with them. Also it is paid by the borrower to the person or organisation that lent money. Interest is the extra amount paid on principal amount with a year marked percent.

But how do we calculate this interest? When the interest is calculated uniformly on the original principal throughout the loan period, what do you call such interest calculation? Yes! It is called simple interest. It is also an increase percent on the Principal. Let us see an example to understand this.

**Example 11:** A sum of ₹ 2500 is borrowed at a rate of 12% per annum for 3 years. Find the simple interest on this sum and also the amount to be paid at the end of 3 years.

**Solution:** Here P = ₹ 2500, T = 3 years, R = 12%

$$\text{As} \quad I = \frac{PTR}{100}$$

$$= \frac{2500 \times 3 \times 12}{100}$$

Interest for 3 years = ₹ 900.

Amount to be paid at the end of 3 years = Principal + Interest

= ₹ 2500 + ₹ 900 = ₹ 3400.

We see that Amount = Principal + Interest = $P + \frac{P \times T \times R}{100} = P\left(1 + \frac{T \times R}{100}\right)$

When T = 1year, Amount $A = P\left(1 + \frac{R}{100}\right)$



SCERT, TELANGANA

14. క్రింది పట్టికలో GST తో కలిసిన బిల్లు మొత్తం ఇవ్వబడినది. GST కలపక ముందు ఆ వస్తువుల ధరను కనుగొనుము.

| క్ర.సం. | వస్తువు | GST % | బిల్లు మొత్తం (₹ లలో) | అసలు ధర (₹ లలో) |
|---|---|---|---|---|
| (i) | వజ్రం | 3% | ₹10,300 | |
| (ii) | ప్రెజర్ కుక్కర్ | 12% | ₹3,360 | |
| (iii) | పౌడర్ డబ్బా | 28% | ₹256 | |

15. ఒక సెల్‌ఫోన్ కంపెనీదారు సెల్‌ఫోన్ రేటును ₹ 4500 గా నిర్ణయించాడు. దానిపై డీలర్ 12% GST చెల్లించి సెల్‌ఫోన్ ఖరీదు చేశాడు. అయితే డీలర్ సెల్‌ఫోన్‌పై ఎంత GST చెల్లించాడు. GST తో కలిపి సెల్‌ఫోన్ కొన్న ధర ఎంత?

16. ఒక సూపర్ బజారులోని వస్తువు వెలలు 4% అమ్మకపు పన్ను కలిపినను రూపాయలకు సవరింపు అవసరం లేక 'n' రూపాయలు అగునట్లు రూపాయలు మరియు పైసలలో నిర్ణయించెను. 'n' ధనసంఖ్య అయిన, 'n' విలువ కనిష్ఠంగా ఎంత ఉండవచ్చును?

## 5.7 చక్ర వడ్డీ

వడ్డీ అనేది సాధారణంగా మనం బ్యాంక్‌లో లేదా పోస్టాఫీస్‌లో డబ్బులు దాచుకొన్నప్పుడు ఇస్తారు. అంతేకాక ఎవరైనా డబ్బులు అప్పు తీసుకొన్నప్పుడు బాకీదారు అప్పు ఇచ్చినవారికి వడ్డీ చెల్లిస్తారు. వడ్డీ అనేది సంవత్సర వడ్డీ రేటుతో అసలు మీద వచ్చే అదనపు సొమ్ము.

కానీ ఈ వడ్డీని ఎలా లెక్కడతారు? వడ్డీని చెల్లించినంత కాలం తీసుకున్న అసలుపై ఒకే విధంగా లెక్కడితే అటువంటి వడ్డీని ఏమంటారు? దానిని సాధారణ వడ్డీ అంటారు. కదా! ఇది కూడా మనం తీసుకున్న అసలుపై పెరుగుదల శాతమే. ఇప్పుడు ఒక ఉదాహరణ చూద్దాం.

**ఉదాహరణ 11:** ₹ 2500 లను 12% వడ్డీ రేటున 3 సంవత్సరాలకు వడ్డీకి తీసుకొనిన, దానిపై వడ్డీని, 3 సంవత్సరముల చివర కట్టవలసిన మొత్తమును కనుగొనుము.

**సాధన:** ఇక్కడ P = ₹ 2500, T = 3 సంవత్సరాలు, R = 12%

$$I = \frac{PTR}{100} \text{ కావున}$$

$$= \frac{2500 \times 3 \times 12}{100}$$

3 సంవత్సరాలకు అగు వడ్డీ = ₹ 900.

3 సంవత్సరముల చివర చెల్లించవలసిన మొత్తము = అసలు + వడ్డీ

= ₹ 2500 + ₹ 900 = ₹ 3400.

పై ఉదాహరణ నుండి మనం ఇలా చెప్పవచ్చు.

$$\text{మొత్తం} = \text{అసలు} + \text{వడ్డీ} = P + \frac{P \times T \times R}{100} = P\left(1 + \frac{T \times R}{100}\right)$$

T = 1 సంవత్సరం అయిన మొత్తం $A = P\left(1 + \frac{R}{100}\right)$



SCERT, TELANGANA



**Try These**

Complete the table

| S. No. | Principal (P) in ₹ | Time (T) in years | Rate of interest p.a. (R) in % | Interest (I) = $\frac{P \times T \times R}{100}$ in ₹ |
|---|---|---|---|---|
| 1 | 3000 | 3 | 6 | |
| 2 | | 2 | 5 | 50 |
| 3 | 1875 | | 12 | 675 |
| 4 | 1080 | 2.5 | | 90 |

Ramesh borrowed an amount of ₹100 at the rate of 10% p.a. (per annum) from Sreenu as hand loan. After 2 years he went to Sreenu to repay his debt. Ramesh gave an amount of ₹ 120 and Sreenu said he has to pay ₹ 1 more. To find out the difference in their calculations, both of them did their calculations on a paper as shown below.

| Ramesh's method | | | Sreenu's method | | |
|---|---|---|---|---|---|
| $1^{st}$ year | Principal amount<br>Interest @ 10%<br>Total amount | ₹ 100<br>₹ 10<br>₹ 110 | $1^{st}$ year | Principal amount<br>Interest @ 10%<br>Total amount | ₹ 100<br>₹ 10<br>₹ 110 |
| $2^{nd}$ year | Principal<br>Interest @ 10%<br>Amount to be paid at the end of $2^{nd}$ year | ₹ 100<br>₹ 10<br>= Principal + Interest on $1^{st}$ year + Interest on $2^{nd}$ year<br>= 100+10+10<br>= ₹120 | $2^{nd}$ year | Principal<br>Interest @ 10%<br>Amount to be paid at the end of $2^{nd}$ year | ₹ 110<br>₹ 11<br>₹ 121 |

The difference in the two methods is ₹1. Why there is a difference in both the methods? You can easily observe that while doing the calculation of interest for $2^{nd}$ year Ramesh took principal amount as ₹ 100 whereas for doing the same Sreenu took ₹ 110. We call the interest calculated by Ramesh as Simple interest. Do you know what we call the interest calculated by Sreenu? In case of Sreenu, the interest is calculated on amount accumulated till then. It is called compound interest.. So Compound interest allows you to earn interest on interest. Which type of interest would you prefer and why ?

SCERT, TELANGANA



**ప్రయత్నించండి**

క్రింది పట్టికను నింపుము.

| క్ర.సం. | అసలు (రూపాయలలో) | కాలము (సంవత్సరాలలో) | వడ్డీ రేటు % లో (R) | వడ్డీ (I) = $\frac{P \times T \times R}{100}$ (రూపాయలలో) |
|---|---|---|---|---|
| 1 | 3000 | 3 | 6 | |
| 2 | | 2 | 5 | 50 |
| 3 | 1875 | | 12 | 675 |
| 4 | 1080 | 2.5 | | 90 |

రమేశ్ ₹100 లను సంవత్సరమునకు 10% వడ్డీ రేటు చొప్పున శ్రీను వద్ద చేబదులు తీసుకొనెను. 2 సంవత్సరముల తరువాత అప్పు తీర్చుటకు అతను శ్రీను వద్దకు వెళ్ళి ₹ 120 లను ఇచ్చెను. శ్రీను అప్పుడు ఇంకొక రూపాయి ఇవ్వవలెనని అడుగగా, లెక్కలో ఎందుకు తేడా వచ్చినదో తెలుసుకొనుటకు ఇద్దరూ వారి లెక్కలను కాగితంపై ఈ క్రింది విధంగా చేశారు.

| రమేష్ చేసిన పద్ధతి | | | శ్రీను చేసిన పద్ధతి | | |
|---|---|---|---|---|---|
| 1వ సంవత్సరం | అసలు<br>వడ్డీ<br>@ 10% మొత్తం | ₹ 100<br>₹ 10<br>₹ 110 | 1వ సంవత్సరం | అసలు<br>వడ్డీ<br>@ 10% మొత్తం | ₹ 100<br>₹ 10<br>₹ 110 |
| 2వ సంవత్సరం | అసలు<br>వడ్డీ<br>@ 10% మొత్తం<br>2వ సంవత్సరం కట్టవలసిన మొత్తం | ₹ 100<br>₹ 10<br>= అసలు + 1వ సంవత్సర వడ్డీ + 2వ సంవత్సర వడ్డీ<br>= 100+10+10<br>= ₹ 120 | 2వ సంవత్సరం | అసలు<br>వడ్డీ<br>@ 10% మొత్తం | ₹ 100<br>₹ 11<br>₹ 121 |

రమేష్ అసలు ₹100 లను తీసుకొనగా శ్రీను రెండవ సంవత్సరానికి వడ్డీ లెక్కించడానికి అసలు ₹110 గా తీసుకున్నాడు. ఇక్కడ రమేష్ లెక్కకట్టగా వచ్చిన వడ్డీని సాధారణ వడ్డీ అంటాము. మరి శ్రీను లెక్కించగా వచ్చిన వడ్డీని ఏమని పిలుస్తారో మీకు తెలుసా? ఇక్కడ వడ్డీని లెక్క కట్టడానికి అప్పటిదాకా జమ అయిన వడ్డీని అసలులో కలిపి దానిని అసలుగా తీసుకొనడం జరిగింది. ఇలా కట్టే వడ్డీనే చక్రవడ్డీ అంటాము. చక్రవడ్డీ అంటే వడ్డీపై వేసే వడ్డీ. మీరు ఈ రెండు రకాల వడ్డీలలో దేనికి ఎప్పుడు ప్రాధాన్యతనిస్తారు?

SCERT, TELANGANA

## 5.8 Deducing a formula for Compound interest

In the above example, we observe that Sreenu calculated compound interest. If it is a year or two, it is easy to do the calculations like that. But if we have more than two years, should we calculate in the same way? Is there a shorter way for finding compound interest? Let us consider an example and try to find out.

When t = 1year Amount (A) = $P\left(1+\frac{R}{100}\right)$ with simple interest

Let $P_1$ = ₹ 10,000 and R = 12% per annum

| Sreenu's method | | | Generalisation of same method | | |
|---|---|---|---|---|---|
| $1^{st}$ year | Principal $P_1$ | ₹ 10,000 | | Principal | $P_1$ |
| | Amount$A_1$ | $10000\left(1+\frac{12}{100}\right)$ <br> $=10000\left(\frac{112}{100}\right)$ <br> = ₹ 11,200 | $1^{st}$ year | Amount $A_1$ | $A_1 = P_1\left(1+\frac{R}{100}\right)$ |
| $2^{nd}$ year | Principal$P_2$ | ₹ 11,200 | $2^{nd}$ year | Principal | $P_2 = P_1\left(1+\frac{R}{100}\right)$ |
| | Amount $A_2$ | $11200\left(1+\frac{12}{100}\right)$ <br> $=11200\left(\frac{112}{100}\right)$ <br> = ₹ 12,544 | | Amount$A_2$ | $A_2 = P_2\left(1+\frac{R}{100}\right)$ <br> $= P_1\left(1+\frac{R}{100}\right)\left(1+\frac{R}{100}\right)$ <br> $= P_1\left(1+\frac{R}{100}\right)^2$ |

Proceeding in this way the amount at the end of 'n' years will be $A_n = P_1\left(1+\frac{R}{100}\right)^n$

